

# ఆహ్లాదం కలిగిస్తున్న 100 సంవత్సరాల రావి చెట్టు

2లో...


నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 14, మే 2023 | 16 పేజీలు




నడిగూడెం, ప్రభాతవార్త : హనుమంతుడు పుట్టిన రోజును హనుమత్ జయంతిగా జరుపుకుంటారు. నేడు నిర్వహించనున్న హనుమత్ జయంతి వేడుకలకు ఆంజనేయస్వామి, శ్రీ కోదండరామస్వామి ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. దేవాలయా ల్లో హనుమాన్ చాలీసా పారాయణం చేయను న్నారు. హనుమత్ జయంతిని ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు కొన్ని చోట్ల, వైశాఖ బహుళ దశమి రోజు మరికొన్ని చోట్ల జరుపు కుంటారు. హనుమంతుడి జన్మ వృత్తాంతం, రామాయణం, శివ మహాపురాణం, తదితర గ్రంధాలలో పేర్కొనబడింది.

## హనుమాన్ జయంతికి.. ఆలయాలు

# ముస్తాబు

- నేడు ఆలయాల్లో హనుమాన్ చాలీసా పఠనం
- ఆకుపూజకు ప్రాధాన్యత

2లో...



## నకిలీ విత్తనాల నియంత్రణపై..

# చర్యలేవీ?

### గ్రామాల్లోకి చేరుతున్న నకిలీ పత్తి విత్తనాలు

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త : వానాకాలం సీజన్ సమీపిస్తుండడంతో మళ్లీ ఈసారి కూడా నకిలీ పత్తి విత్తనాల జోరు కనిపిస్తుంది. దళారులు ముందు చూపుతో రహస్యంగా నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంట గట్టేందుకు ప్రణాళిక చేస్తున్నారు. జిల్లాలో సాగయ్యే పత్తి పంట సాగులో 30 నుండి 40 శాతం బిటి-3(చోర్ బీటీ) విత్తనాలే కావడం గమ నార్హం. ప్రతి ఏటా జిల్లాలో సీజన్‌కు ముందు నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం, కేసులు నమోదు చేయడం పరిపాటిగానే మారుతుంది.



2లో..

**జిల్లాలో 6.70 వేల పత్తి సాగు విస్తీర్ణం:**

గత సంవత్సరం వానాకాలంలో రైతులు 5.53 వేల ఎకరాల్లో పత్తి పంట పండించగా ఈ సంవత్సరంలో జిల్లాలో 6.70 వేల ఎకరాల్లో రైతులు పత్తి పంట సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రైతులు వేసవి దుక్కులు, సేంద్రీయ ఎరువుల తరలింపు పనుల్లో నిమగ్నమయ్యారు. నెల రోజుల్లో రైతులు



## సీసీ కెమెరాల

# నిద్రావస్థ

- పట్టించుకోని పోలీసులు
- ప్రజా ధనం వృథా...
- శాలిగౌరారంలో పనిచేయని సిసి కెమెరాలు

వివరాలు 2లో..

శాలిగౌరారం ప్రభాతవార్త

ఒక్కో సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమంటూ పోలీసు అధికారులు ప్రకటనలు ఇవ్వడం మనం వింటున్నాం. దీనిని బట్టి సిసి కెమెరాలకు పోలీసు విభాగంలో ఎంత ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నేడు అలంకార ప్రాయంగా మారాయి. పట్టించుకోవాల్సిన పోలీసు వాటిపై దృష్టి సాధించలేకపోయారు. రెండు సంవత్సరాల క్రితం ప్రజల సహకారంతో అప్పటి ఎస్ఐ దాదాపు రూ.3 లక్షల వ్యయంతో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి, అంబేద్కర్ చౌరస్తా, పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. అవి కేవలం కొన్ని రోజులు మాత్రమే పనిచేశాయి. ఈవ్ టీజర్ల, ఆకతాయిలా దుమ్ము దులిపే మూడో కన్ను సిసి టివీలు గంటల వ్యవధిలోనే నేరస్తులను కటకటాల పాలు చేస్తున్నాయి. కేసుల చేధనలో అండగా నిలుస్తున్నాయి. మంచి సత్ఫలితాలు ఇస్తుండడంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రజల



# అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు

- కర్ణాటక ఫలితాలతో నూతన ఉత్తేజంతో కాంగ్రెస్ కార్యకర్తలు
- జిల్లా వ్యాప్తంగా బాణాసంచా పేల్చి పెద్ద ఎత్తున సంబురాలు



వివరాలు లోపలి పేజీల్లో...

# నకిలీ విత్తనాల నియంత్రణపై చర్యలేవీ?

(మొదటి పేజీ తరువాయి..)

విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసే అవకాశం ఉంది. జిల్లాలో తొలకరి వర్షాలకే పత్తి, వరి, సోయాబీన్ పంటలను వేస్తారు. ఈ నెల చివరిలో తొలకరి వర్షాలు కురిస్తే విత్తేందుకు ఎరువులు, విత్తనాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ యేడు సకాలంలోనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించడంతో రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడు వర్షాధారంగా పండించే పత్తి పంటలకు మద్దతు ధర భారీగా పెరగడం, ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం, ప్రభుత్వం ఈ పంటను ప్రోత్సహించడంతో ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పర్యావరణం దెబ్బతినడంతో పాటు రైతులకు అన్ని రకాల నష్టం కలిగించే బీటీ-3 పత్తి విత్తనాలపై ప్రభుత్వం నిషేధం విధించినా రైతులు మాత్రం సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా దళారులు గుట్టు చప్పుడు కాకుండా అమ్మేందుకు సిద్ధమవుతున్నారు.

**ముందు చూపు లేని అధికారులు:**

నకిలీ విత్తనాల సరఫరాను అరికట్టేందుకు అధికారులకు ముందు చూపు కరువవుతుంది. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా వ్యవసాయ శాఖ అధికారుల తీరు కనిపిస్తుంది. వానాకాలం సీజన్ దగ్గర పడడంతో వ్యాపారులు, రైతులు విత్తనాలు, ఎరువులపై దృష్టిసారిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఏటా జిల్లాలో నకిలీ విత్తనాల దందా వెలుగు చూస్తూనే ఉంది. అయినా అధికారులు కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టడం లేదు. పోలీసులు, వ్యవసాయశాఖ అధికారుల సమన్వయంతో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా సరిహద్దులు, ఫర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక దృష్టిని సారించాల్సి ఉంటుంది.

**బీటీ -3 పైనే ఆసక్తి:**

నిషేధిత బీటీ - 3 పత్తి విత్తనాలపైనే రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే కలుపు నివారణ లేకుండా పంట దిగుబడులు చేతికి వచ్చే అవకాశం ఉన్న బీటీ - 3 కోసం ఆసక్తి చూపుతున్నారు. కొన్నేళ్లుగా ఈ విత్తనాలను ప్రభుత్వం నిషేధించినా అమ్మకాలు మా త్రం కొనసాగుతున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని విక్రయించేందుకు కొందరు వ్యాపారులు గ్రామాల్లో ప్రతినిధులను నియమించుకుని వారి ద్వారా రైతులకు అందజేస్తున్నారు. ఏజెంట్లకు ఎంతో కొంత కమీషన్ ఆశచూపుతూ విక్రయాలు పెంచుకుంటున్నారు. 750 గ్రాముల బీటీ - 3 పత్తి విత్తన ప్యాకెట్ ధర డిమాండ్‌కు అనుగుణంగా రూ. 800 నుండి 1200 వరకు అమ్ముతున్నారు. ఇప్పటికే కొంత మంది రైతుల వద్దకు బీటీ - 3 విత్తనాలు చేరడంతో విత్తేందుకు సిద్ధమవుతున్నారు. తొలకరి వర్షాలు కురవగానే సాగుకు సన్నద్ధమవుతున్నారు. రైతుల డిమాండ్‌ను బట్టి ఆయా గ్రామాల్లో నకిలీ విత్తనాలను నిల్వ చేస్తున్నట్లు తెలుస్తుంది.

**రహస్యంగా దిగుమతి:**

వ్యాపారులు నిషేధిత పత్తి విత్తనాలను గుట్టుచప్పుడు కాకుండా ఇతర రా ష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి బీటీ - 3 విత్తనాలు జిల్లాకు సరఫరా అవుతున్నట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా తదితర ప్రాంతాల నుండి భారీగా తరలిస్తున్నట్లు సమాచారం. గతంలో పట్టుబడిన నకిలీ విత్తనాలన్నీ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల నుండి తరలించినవేనని అధికారులు పేర్కొంటున్నారు. వ్యాపారులు అదును చూసి వివిధ మార్గాల్లో సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. స్థానిక ంగా నిల్వ చేసుకున్న పత్తి విత్తనాలను రహస్యంగా ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లలో గ్రామాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు.

**పకడ్బందీ చర్యలు: సుచరిత, జిల్లా వ్యవసాయశాఖ అధికారి**

అనుమతి లేని పత్తి విత్తనాలను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలకు పూనుకుంటున్నాము. జనటికల్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ నిర్ణయించిన విత్తన రకాలను మాత్రమే అనుమతించిన డీలర్లు విక్రయించే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించింది. అన్ని రకాల లైసెన్స్‌లు, అనుమతి కలిగిన డీలర్లతో విత్తన విక్రయాలపై తగిన సలహాలు, సూచనలు కూడా ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే విత్తన చట్టాన్ని ప్రయోగించాలని, ఎంతటి వారినైనా ఉపేక్షించొద్దని జిల్లా వ్యవసాయశాఖ నుండి కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలను విక్రయించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. విత్తన విక్రయాలపై అన్ని సా ్థయిల్లో తనిఖీ బృందాలు ఉంటాయి. అక్రమ, నకిలీ విత్తనాలు విక్రయించినట్లు గుర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. రైతులకు విత్తన విక్రయాల్లో అనుమానాలు తలెత్తినట్లయితే వెంటనే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలి. వ్యవసాయశాఖ సూచనల మేరకు మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలి.

# హనుమత్ జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి..)

ఆంజనేయస్వామి భక్తులు దీక్షను తీసుకుని భక్తిశ్రద్ధలతో అవలంబిస్తారు. 41 రోజులు దీక్షను చేపట్టి హనుమత్ జయంతిని జరుపుకుంటారు. శ్రీరామ చంద్రుడికి అత్యంత విధేయుడు ఆంజనేయుడు. విశ్వాసపాత్రుడు, నమ్మిన బంటు. సూర్యోదయం సమయంలో ఆంజనేయుడిని ఆరాధిస్తారు. హను మాన్ భక్తులంతా ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. ఆంజనేయుడి జన్మ వృత్తాం తానికి సంబంధించి హిందూ పురాణ కథ ఒకటుంది. పుంజికస్థల అనే అప్సరస అంజనా అనే వానర కాంతగా జన్మించింది. కేసరి అనే వానర వీరుడు ఆమెను వివాహమాడాడు. వారు సంతానం కోసం భక్తిశ్రద్ధలతో శివుడిని ఆరాధించారు. ఈ క్రమంలో వాయుదేవుడు శివుని తేజమును పండు రూపంలో అంజనకొసగెను. అంజనకు జన్మించిన సుతుడే ఆంజనే యుడు. కేసరి నందనుడని, వాయు దేవుని అనుగ్రహంతో జన్మించినందున వాయుసుతుడు అని కూడా అంటారు. హనుమంతుడి జన్మ వృత్తాంతానికి సంబంధించి మరెన్నో కథలు ఉన్నాయి. హనుమంతుడి అమోఘమైన సేవల కారణంగా సీత తిరిగి వచ్చిందని అయోధ్యలో రాముడు పట్టాభిషేకంతో ప్రజలు ఆనందంగా ఉండడాన్ని గ్రహించిన శ్రీరాముడు హనుమంతుడిని చైత్ర పౌర్ణమి రోజున ఘనంగా సన్మానించి ఆలింగనం చేసుకున్నాడు. నాటి నుండి ఈ వేడుకలను జరుపుకుంటున్నారు. హనుమత్ జయంతి రోజు ఆలయాల్లో కుంకుమ, పసుపు, సింధూరం, పుష్పాలు, తమలపాకులు తదితర పూజా సామాగ్రితో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. హనుమత్ జయంతి ప్రాధాన్యతను తెలియజేస్తారు. భక్తులు పలు నియమాలు పాటిస్తారు. హనుమత్ జయంతి రోజు భక్తులు నేలపైనే నిద్రిస్తారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. వేకువజామున లేచి తలంటుస్నా నాలు ఆచరించి ఆలయాల్లో పూజలు చేస్తారు. భజరంగి మంత్రాలను పఠిస్తారు. సింధూరాన్ని అర్పించాలి. సుందరకాండ పారా యణం చేస్తే మంచిది. ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడని భక్తుల నమ్మకం. ఆంజనేయుడు చిరంజీవిగా ఉంటాడని దీవించబడా ్డడు. హనుమంతుడిని ఆరాధిస్తే మంచి ఫలితాలు కలుగుతాయి. సర్వత్రా విజయం లభిస్తుంది. శుభాలు కలుగుతాయి. హనుమంతుడు సింధూరం పూసుకోవడం వెనుక కథ ఉంది. సీతమ్మ పాపిట బొట్టు పెట్టుకోగా హనుమంతుడు అడిగాడు. నేను పాపిట బొట్టు పెట్టుకోవడం వల్ల రాముడి ప్రేమను పొందానని చెబుతుంది. బొట్టు రామయ్యకు ఇష్టమని చెప్పడంతో హనుమంతుడు సింధూరాన్ని ఒంటి నిండా పూసుకుంటాడు. ఇదిలా ఉండగా హనుమత్ జయంతి రోజు ఆకు పూజ ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక రోజు సీతమ్మ అందించే తమల పాకుల చిలకలను సేవిస్తున్న శ్రీరాముని వద్దకు వచ్చిన ఆంజనేయుడు స్వామి మీ నోరు అంత ఎర్రగా ఎందుకు అయిందని అడిగాడు. తమలపాకులు తింటే నోరు ఎర్రగా అవుతుందని రాముడు పేర్కొన్నాడు. ఆరోగ్యానికి చాలా మంచిదని రాముడు చెప్పగానే వెంటనే ఆంజనేయుడు అక్కడి నుండి వెళ్లిపోయి కొంత సేపటికి ఒంటి నిండా తమలపాకులను కట్టుకుని గంతులు వేసుకుంటూ వచ్చి ఆనందాన్ని వ్యక్తపరిచారు. స్వామి వారు ఎక్కువగా తమలపాకు, అరటి తోటల్లో విహరిస్తారు. ఆంజనేయ స్వా మి రుద్రసంభూతుడు. తమలపాకులు శాంతినిస్తాయి. దీంతో తమల పాకులతో పూజిస్తే ప్రజలకు శాంతి, సుఖం లభిస్తుంది. ఏది ఏమైనప్పటికీ హనుమత్ జయంతి వేడుకల్లో పాల్గొని భక్తులు భగవంతుని కృపకు పాత్రు లు కానున్నారు. ఈ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తుల తాకిడి పెరగనున్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల కమిటీల సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# జేపీఎస్‌లను పర్మినెంట్ చేయాలి

## -జేపీఎస్‌ల సమ్మెకు సీపీయం మద్దతు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోకి ములకపాడు గ్రామంలో యలమంచి సీతారామయ్య భవన్ వద్ద రేగుబల్లి ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన సీపీయం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. జేపీఎస్‌లు చేస్తున్న సమ్మెకు సీపీయం పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పరిష్కరించాలని గత నాలుగు సంవత్సరాలుగా జేపీఎస్‌లు పల్లెల్లో ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వారిని రెగ్యులైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీయం పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యాసా శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కల్లూరి దేవీ, లక్ష్మీనగరం ఉపసర్పంచ్ గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, వీర్రాజు, లక్ష్మీనర్సు, తదితరులు పాల్గొన్నారు.

# నిద్రావస్థలో సిసి కెమెరాలు

(మొదటి పేజీ తరువాయి..)

శ్రేయస్సు, భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ముఖ్యమైన గ్రామాల్లో ఈ సిసి కెమెరాలను అమర్చారు. నేర నియంత్రణే లక్ష్యంగా టెక్నాలజిని అందిపుచ్చుకుంటూ పోలీసులు ముందుకు వెళ్తున్నారు. అలాంటి నిఘా నేత్రాలు కొన్ని నెలలుగా నిద్రపోతున్నాయి. మండల కేంద్రంలో ఐదు రోజుల క్రితం అడ్డూరు గ్రామానికి చెందిన రైతు సుల్తాన్ వెంకటయ్య తనకున్న నాలుగున్నర ఎకరాలలో వరి పంట సాగు చేశాడు. పండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మగా రూ. 2.90 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. శాలిగౌరారం ఎస్‌బిఐ బ్యాంకులో తన డబ్బులను డ్రా చేసుకొని బైక్‌పై వెళ్తుండగా సినీ ఫక్కీలో రైతు ముఖాన మత్తు స్ప్రే చేసి నగదు తీసుకొని పరారయ్యారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దాన్ని చేధించడంలో మాత్రం విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు అవి పని చేయకపోవడంతో నిందితులను సకాలంలో గుర్తించాలంటే పోలీసులకు తలనొప్పిగా మారింది. ఒకవేళ సిసి కెమెరాలు పనిచేసి ఉంటే చోరీ సంఘటన దృశ్యాలు కెమెరాలో రికార్డులై సులువుగా దొంగలను పట్టుకునే అవకాశం ఉండేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కెమెరాలు పనిచేసే విధంగా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆహ్లాదం, ఆశ్చర్యాన్ని కలిగిస్తున్న 100 సంవత్సరాల రావి చెట్టు

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న సుమారు 100 సంవత్సరాల రావి చెట్టు ఆనందాన్ని , ఆహ్లాదాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి కొద్ది రోజులపాటు ఎలాంటి ఆకులు లేకుండా బోసిగా ఆశ్చర్యంగా కనిపిస్తోంది. మే మాసం ప్రారంభంలోనే లేత ఆకులతో ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. తర్వాత పూర్తిస్థాయి ఆకులతో నిండుగా ఎంతో పచ్చగా ఆనందం కలిగించేలా ఉంటుంది. ఇలా నెలరోజుల్లో మూడు రకాలుగా రావిచెట్టు కనువిందు చేస్తూ కనిపిస్తుంది. దాదాపు 100 సంవత్సరాల చరిత్ర గల ఈ రావి చెట్టు కింద వేలమంది విద్యార్థులు విద్యను అభ్యసించారు. అనేక మంది ఉపాధ్యాయులు ఈ చెట్టు నీడలో తమ విద్యా బోధన గావించి అనేక మంది విద్యార్థులకు విద్యాదానం చేసి వారి కుటుంబ సభ్యులకు చక్కటి మార్గదర్శకత్వాన్ని అందించారు. దీంతో అనేకమంది గొప్పవాళ్లు కాగా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో రాణించేలా విద్యను ఈ చెట్టు నీడలో అభ్యసించారు. ఆ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు పాఠశాల గురించి, రావి చెట్టు గురించి తప్పకుండా తెలియజేస్తూ ఏదో ఒక సమయంలో చూపిస్తూ ఉంటారు. అంతటి గొప్పనైన చరిత్ర గల విలువైన ఈ రావి చెట్టు పెద్ద పెద్ద గాలులకు నేలరాలకుండా చుట్టూ గద్దెని కూడా ఏర్పాటు చేశారు. వేసవి సమయంలో అనేక మంది ఈ చెట్టు కింద కూర్చుని సంతోషంగా గడుపుతారు.

# కర్ణాటకలో విజయవంతంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు

## -మండల కేంద్రంలో బాణా సంచా కాల్చి స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## -దుమ్ముగూడెం బైక్ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు సమక్షంలో కేక్‌ను కట్ చేసి స్వీట్‌లను పంచిపెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల బాణాసంచాను పేల్చి సంబురాలు చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా లంకా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, సీరపు అప్పలరెడ్డి, తోటమళ్ల సంగీతరావు, లంకా శివ, కనుబుద్ది దేవా, కుర్సం మారయ్య, జిలకర వెంకటేశ్వర్లు, సందీప్, అశోక్ పాల్గొన్నారు.

# మారోజు వీరన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలి

అర్వపల్లి 13 (ప్రభాతవార్త

ఈ నెల 16న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో జరిగే కామ్రేడ్ మారోజు వీరన్న 24వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు దడిపల్లి వెంకట్ కోరారు. శనివారం అర్వపల్లిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ పోరాట యోధుడు కామ్రేడ్ మారోజు వీరన్న అని అన్నారు. బహుజన తెలంగాణ వస్తే బహుజనుల బతుకులు మారుతాయని నమ్మి అంబేద్కర్, మార్క్స్ కన్న కలలు సాధించడానికి వారి బాటలో పయనించి నిరంతరం అనేక విప్లవ ఉద్యమాలకు ప్రాణం పోసిన గొప్ప తాత్వికుడు మారోజు వీరన్న అని కొనియాడారు. వర్ధంతి సభకు అధిక సంఖ్యలో వీరన్న అభిమానులు పాల్గొని విజయవంతం



చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు తుంగతుర్తి డివిజన్ నాయకులు ఈదురు వీరపావయ్య, జహంగీర్, యాగయ్య, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం

### - ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ

నేరేడుచర్లటౌన్ మే 13 (ప్రభాతవార్త



కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాం గ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంతో నేరేడుచర్లలో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని జరుపుకున్నారు. స్థానిక అన్ని ప్రధాన వీధుల్లో భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రధాన కూడలి వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాం గ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఫలితాలలో కాంగ్రె స్ పార్టీ ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. ఈ ఫలితాల ఉత్సాహంతో తెలంగాణలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ అత్యధిక పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకొని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పట్టం కట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ విజయోత్సవంలో కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లా కృష్ణమూర్తి, తాళ్ల సురేష్‌రెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, రాచకొండ అజయ్, గజ్జెల కోటేశ్వరరావు, కృష్ణారావు, పాండునాయక్, సైదానాయక్, రామకృష్ణ, నగేష్, శ్రీను, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్ళచెరువు మే 13 (ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీసేవలు, గుడిసేవలు, పంచామృతాభిషేకములు, విష్ణుసహస్రనామ పారాయణ ములు, కుంకుమార్చనలు, హారతులు, భజనలు, విశేషఅర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారికి

### వెండి తమలపాకుల దండ బహూకరణ



మేళ్ళచెరువు మే 13 (ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి రూ.60వేల విలువగల కేజీ బరువు గల వెండి తమలపాకులదండలను భక్తులు గాదె పాపారావు ఇందిర దంపతులు బహూకరించారు. అట్టి దాతలను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి

నేరేడుచర్లటౌన్ మే 13 (ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శివాలయం ఆవరణలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఉదయం 6.30ని.లకు పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, 11సార్లు హనుమాన్‌చాలీసా పారాయణంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలగిరి 13 (ప్రభాతవార్త



ఈ నెల 16న తిరుమలగిరిలో జరిగే మారోజు వీరన్న యాదిలో పాటల నీరాజనం పోస్టర్‌ను హైదరాబాదులో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సమక్షంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట చింతకుంట్ల పరేమేష్, దిలీప్‌నాయుడు, శ్రీను, చందు, నాగార్జున, వెంకన్న, రాములు, అంజయ్య, చంద్రశేఖర్, విష్ణు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

తిరుమలగిరి 13 (ప్రభాతవార్త



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నియోజకవర్గ చైర్మెన్ హాఫీజ్, అంబేద్కర్, విశ్వేశ్వర్, వీరేష్, జమ్మిలాల్, దానయ్య, ఖలీల్, సోమనర్సయ్య, అబ్బాస్, లింగయ్య, మల్లయ్య, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ అందజేత

తిరుమలగిరి 13 (ప్రభాతవార్త



స్నేహ యువజన సంఘం, ఫ్రెండ్స్ యువజన సంఘాలకు ఆర్‌జెఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో వాలీబాల్, షటిల్ కిట్లను శనివారం సిహెచ్ రాజశేఖర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ శారీరక ధృడత్వాన్ని పెంపొందించుకోని కానిస్టేబుల్, ఆర్మీ ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, మల్లేష్, అజయ్, పరుశరాములు, రాము, సాయి, చింటు, గణేష్, కిరణ్, నరేందర్, విక్రమ్, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల సంబరాలు

శాలిగౌరారం 13 (ప్రభాతవార్త



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఊరేగింపుతో బాణాసంచా పేలుస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, తిరుపారి మల్లయ్య, బండపల్లి కొమురయ్య, భూపతి అంజయ్య, కందాల సమరంరెడ్డి, నోముల జనార్దన్, పరమేష్, నరేష్, మహేష్, సతీష్, వెంకటయ్య, అంజయ్య, దానయ్య, సైదులు, క్రిష్ణ, శ్రీనివాస్, రామచంద్రు, కవిత వెంకన్న, వరుశరాములు, భాస్కర్, భిక్షం, సైదా, సత్యనారాయణ, యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అనిల్, సాయిగణేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట ఉత్సవం

### - ఎమ్మెల్యే శానంపూడి, మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌లకు పూర్ణకుంభ స్వాగతం



మేళ్ళచెరువు మే 13 (ప్రభాతవార్త

మండలంలోని వెల్లటూరు గ్రామంలో శనివారం శ్రీకంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టమహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైది రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌లకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయమర్యాదలతో సత్కరించారు. గణపతిహోమం, వాస్తుపూజ, పంచామృతాభిషేకములు, హారతులు, భజన కోలాటములు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాదవితరణ, ప్రత్యేక ప్రతిష్టపూజలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు కొట్టె పద్మసైదేశ్వరరావు, చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, కృష్ణ, అంతయ్యతోపాటు వేదపండితులు, ఆలయ కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణములు

మేళ్ళచెరువు మే 13 (ప్రభాతవార్త

స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాజయంతి ఉత్సవ కార్యక్రమాలలో భాగంగాహనుమా చాలీసా పారాయణములు, 1008 తమలపాకులతో అర్చనలు, భజనలు, గుడిసేవలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రూ. 600 వేతనం ఇవ్వాలి

*చిట్యాల రూరల్, మే 13 (ప్రభాతవార్త)*

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి రూ. 600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కత్తుల లింగస్వామి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సర్వేలో భాగంగా మండలంలోని వెలిమినేడు గ్రామంలో జరుగుతున్న పనులను ఆయన ఆ సంఘం నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. కూలీలతో నేరుగా మాట్లాడి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. వేసవి దృష్ట్యా కూలీలకు సరైన వసతులు కల్పించకుండా కూలీలను పనికి దూరం చేస్తుందని ఆవేదన



వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో మంచి నీళ్లు, నీడ కోసం టెంట్, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని, పనిముట్లకు ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి పార, గడ్డపార, తట్ట ఉపాధి కార్మికులకు ఇవ్వాలన్నారు. పనిముట్లు, మెడికల్ కిట్లు, తాగు నీటి సౌకర్యాలను రద్దు చేస్తూ కూలీలను పొమ్మ న్నలేక పొగబెడుతుందని ఆరోపించారు. పెరుగు తున్న నిత్యావసర వస్తువుల ధరలకను గుణంగా ఉపాధి కూలీలకు రేట్లు పెంచి రూ. 600 కూలీ ఇవ్వా లని, ప్రతి కుటుంబానికి ఏడాదిలో 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. గతేడాది చేపల చెరువులో పనిచేసిన కూలీలకు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆరూరి శ్రీనివాస్, పంది నరేష్, ఆరూరి శంభయ్య, ఆరూరి నర్సింహ, నాతి వెంకట రామయ్య, ఏదుకొండల బసవయ్య, అండాలు, పద్మ, యాదమ్మ, సుశీల శంకరమ్మ, పార్వతమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు పట్ల హర్షం

*చిట్యాల, మే 13 (ప్రభాతవార్త)*



కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున విజయం సాధించిన సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి ఆనందంతో స్వీట్లు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోకల ఏసురత్నం, బోడ శ్రీను, పాల శివ, జంపాల వెంకన్న, ముప్పా ముత్తిరెడ్డి, ఎస్‌కె ఫరీద్, ఎస్‌కె జావీద్, పిల్లి నగేష్, పాల మోషే, రైల్వే మల్లేష్, జిట్టా శ్రీకాంత్, ఎండి అన్వర్, భిక్షం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, మే 13 (ప్రభాతవార్త)*



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని నర్సమ్మ, జన్నపాల పెంటమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో భాదిత కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పంపించిన నగదును ట్రస్టు సభ్యులు శనివారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, ట్రస్టు సభ్యులు, నాయకులు ఉయ్యాల నరేష్‌గౌడ్, జన్నపాల గోపాల్, సైదులు, రూపని ఎల్లయ్య, నడి ఒపల్లి గోపాల్, మర్రి రమేష్, అశోక్, సాగర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

*కోదాడ రూరల్, మే 13 (ప్రభాతవార్త)*

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లా డుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, పంచాయితీరాజ్‌శాఖ మంత్రి జెపిఎస్‌లను పట్టించుకోకపోగా ఉద్యోగంలో చేరకపోతే తొలగి స్తామని బెదిరింపులకు పాల్పడడం వలనే అభద్రతా భావంతో మనస్తాపానికి గురై వరంగల్



జిల్లా ఖానాపూర్ మండలంలోని బైరి సోని అనే ఉద్యోగిని గ్రామపంచాయితీ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ కొండా భీమయ్యగౌడ్ మాట్లాడుతూ సోనీ మరణంపై ప్రభుత్వం వెంటనే స్పందించి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని బిఎస్పీ డిమాండ్ చేస్తుందన్నారు. పరీక్ష రాసి వచ్చి నటువంటి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను పర్మినెంట్ చేయక పోవడం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశంలో కందుకూరి ఉపేందర్, పాతకోట్ల శ్రీనివాస్, అంతోటి జ్యోతి, కత్తి నాగబాబు, ముదిగొండ నాగయ్య, నెమ్మాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే పల్లెల సమగ్రాభివృద్ధి: ఎమ్మెల్యే చిరుమర్తి

*చిట్యాల రూరల్, మే 13 (ప్రభాతవార్త)*

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెల సమగ్రాభివృద్ధి సాధ్యపడిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంఖుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నాయకత్వంలో మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మాజీ ఎంపిటిసి జనగాం నర్సింహగౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను



వెంకటేష్‌గౌడ్, సుంకరి యాదగిరిగౌడ్, మామిడాల పాండు, వార్డు సభ్యులు నల్లవెల్లి వినోద రమేష్, మాలిగ నాగమణి నర్సింహ, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు నల్లవెల్లి రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు నకిరేకంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## దళిత కాలనీలో యుద్ధప్రాతిపదికన సమస్యలను పరిష్కరించాలి

*చిట్యాల, మే 13 (ప్రభాతవార్త)*



స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ల అవుతున్నా దళితవాడలో అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాలు, ఓవర్ హెడ్ ట్యాంకులకు పూర్తి స్థాయిలో నోచుకోలేదని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాళ్లు, సాగర్ తాగు నీరు, ప్రాథమిక విద్యా లయాలు, గ్రంథాలయాలు, అంగన్‌వాడీ స్కూల్స్, హరితహారంపై కేంద్రీకరణ లేని దళిత కాలనీలు కోకొల్లలుగా ఉన్నాయని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బెల్లపు కిషన్, రెడ్డిమళ్ల నరసింహ, మేడి సంతోష్‌కుమార్, నూనె శ్రీకాంత్, కంచి లక్ష్మయ్య, బొప్పని ప్రకాష్, రాపోలు రంగయ్య, నూనె రాజు, తుంగ యాదగిరి, దాసరి శ్రవణ్‌కుమార్, చిట్టిమళ్ల శ్రవణ్‌కుమార్, బుంగ రమేష్, పంగరెక్క కృష్ణయ్య, కట్ట శ్రీనివాస్, బక్కతట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమత్ జయంతికి వెలిమినేడు ఆలయం ముస్తాబు

*చిట్యాల రూరల్, మే 13 (ప్రభాతవార్త)*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం హనుమాన్ జయంతికి ముస్తాబైంది. ఆదివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, రక్షా బంధనం, అభిషేకాలు, సుదర్శన హోమం, పూర్ణాహుతి, సంక్షేప రామాయణ హోమం, లక్ష మల్లికా పుష్పార్చన, నాగవెల్లి దళార్చన, 108 అష్టోత్తర శత ఘటాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి దంపతులు, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*హాలియా, (ప్రభాతవార్త). మే 13:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మోటమర్రి ప్రభుదాస్ బైక్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతునికి కటుంబానికి కొత్తపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, బూడిద శేఖర్, అలుగుల గోవిందరెడ్డి, వార్డు మెంబర్ ఎల్లయ్య, లింగయ్య, ఊర వెంకటయ్య, నర్సింగ్ శ్రీను, మేకల లింగయ్య, ఊర అఖిల్, కాశ్య, గుంటి చంద్రశేఖర్, అవుల లక్ష్మయ్య , రత్తయ్య , సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి

*చిట్యాల, మే 13 (ప్రభాతవార్త)*

హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శివాలయ కమిటీ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు తెలిపారు. అర్చక సంగం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో ఆంజనేయస్వామికి అభిషేకాలు, సింధూర అర్చన, తమలపాకులతో దళార్చన నిర్వహిస్తున్నట్లు అలాగే వడమాల, బూరెల మాల, అరటిపండుతో అలంకరించి అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు హనుమాన్ జయంతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలి

## ... పాల్గొన్న జయవీర్‌రెడ్డి

తిపురారం,13మే, ప్రభాతవార్త:

దక్షిణ భారత దేశంలో కాంగ్రెస్ కంచుకోట కర్ణాటకలో శనివారం ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డికి బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్, ముడిమాళ్ళ బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాలతో భారీ ర్యాలి నిర్వహించి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతాయని, అందుకు అందరం సంఘటితంగా పనిచేయాలన్నారు. ప్రజా కంటక బిజెపి పాలనకు చరమగీతం పాడిన కర్ణాటక ప్రజలను, నాయకులను , కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గట్టు యాదగిరి, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, పార్టీ జిల్లా నాయకులు ఆలంపల్లి జానయ్య, అమరేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొసిరెడ్డి నరేష్, పార్టీ మండల, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు వెంకట్రామ్ నాయక్,పద్మ, రామకృష్ణ, రాజారాంసింగ్, సింగం కృష్ణ, వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



# తెలంగాణలో కర్నాటక ఫలితాలే పునరావృతం

## టిపిసిసి ప్రతినిధి సుంకరబోయిన నర్సింహయాదవ్

కట్టంగూర్, మే 13 ప్రభాతవార్త



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి నకిరేకల్ నియోజకవర్గ ప్రతినిధి సుంకరబోయిన నర్సింహయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆ రాష్ట్రంలో బిజెపి పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, సమయం చూసి కర్రు కాల్చి బిజెపికి వాత పెట్టారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలంగాణలో బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కెసిఆర్ పాలనపై కూడా ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రానుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బొడ్డుపల్లి సైదులు, ముక్కాముల శేఖర్, బొజ్జ శ్రీను, నర్సింగ్ సంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఆలేరు, మే 13, ప్రభాతవార్త:

కర్ణాటక అసెంబ్లీ 2023 ఎన్నికల్లో 224 సీట్లకు 113 మ్యాజిక్ ఫిగర్ గాను 136 సీట్లను కైవసం చేసుకోవడం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడంతో శనివారం ఆలేరు మున్సిపల్ పరిధిలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ మండల కమిటీ సమక్షంలో బాణ సంచాలు పేల్చి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేస్తూ జై కాంగ్రెస్ నినాదాలు చేస్తూ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమల అశోక్, ఎంపీటీసీ అరె ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మొదటి వార్డు కౌన్సిలర్ చింతలపల్లి సునీత శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మాజీ ఎంపీటీసీ జైన్, వల్లపు ఉప్పలయ్య, పోరెల సతీష్, సుంకరి విక్రమ్, కుళ్ల నర్సింహులు, అంగడి ఆంజనేయులు, అనిల్, కల్వకుంట్ల లోకేస్, బంద్రు జహంగీర్, పరై రమేష్, బీస కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# డిండిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

డిండి, మే 13 ప్రభాతవార్త



కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయాన్ని హర్షిస్తూ డిండి మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చుతూ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం డిండి పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో విజయం సాధించడం ఖాయమని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, కేంద్రంలో కూడా రాహుల్‌గాంధీ నేతృత్వంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కెసిఆర్ పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గరలోనే వచ్చాయన్నారు. ఈ కార్య క్రమంలో యన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్,మండల కాంగ్రెస్ నాయకులు ముదావత్ మల్లేష్‌నాయక్,మండల బీసీ సెల్ అధ్యక్షులు బల్మూరి లక్ష్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు పీర్ మహ్మద్,సింగజోగి కృష్ణయ్య, బల్మూరి సాయిబాబా, ముదావత్ సతీష్, పోలా వెంకటేష్,అవుట మల్లేష్, పొలం లక్ష్మణ్, ఎదుర్ల ఆనంద్, జగన్మోహన్, తిరుపతయ్య ,శివ రుద్ర, హరిసింగ్ చౌహాన్, గోపాల్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పృథ్వీ, అజయ్, జహీర్ ,సమీర్, అనిల్, హుస్సేని, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన బిల్యానాయక్

చింతపల్లి,13మే, ప్రభాతవార్త:



చింతపల్లి మండల పరిధిలోగల పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ నక్కగోని మల్లయ్య కుమారుడు వెంకటేష్‌యాదవ్, విజయ వివాహ వేడుకలకు శనివారం దేవరకొండ కాంగ్రెస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్, స్థానిక ఎంపిటిసి సునిత వసంత్ నాయక్, మాజీ ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్‌గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సిద్దగోని కృష్ణ, అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్ , బెదరకోట బాస్కర్, రాజేష్, శ్రీను , దొంతగోని సత్తయ్య, లక్ష్మినారాయణ, జైపాల్‌నాయక్, పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయంపై కట్టంగూర్‌లో సంబరాలు


కట్టంగూర్, మే 13 ప్రభాతవార్త



కర్ణాటకలోని శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అఖండ విజయాన్ని సాధించడంతో కట్టంగూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు.ఈసందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మాద లింగస్వామిలు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో విజయం సాధించడం ఖాయమని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, కేంద్రంలో కూడా రాహుల్‌గాంధీ నేతృత్వంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కెసిఆర్ పాలనకు ముగింపు పలికే రోజుల దగ్గరలోనే వచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, వార్డుసభ్యులు కాపుగంటి గోపి,ఈట్కూరి శ్రీను, పొడిచేటి శ్రీకాంత్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకు బండారు ఆనంద్, పొడిచేటి జున్ను, దగడ్ మధు,హరీష్,రాజు,శంకర్,ఉదయ్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలోప్రతిభ విశ్వబ్రాహ్మణ బిడ్డ

దేవరకొండ,13మే, ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా దేవరకొండకు చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన సొనగంటి శ్రీనిధి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో వెయ్యి మార్కులకుగాను 985 సాధించి డివిజన్ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటిందీ. ఈ సందర్బంగా దేవరకొండ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించారు.ముందుముందు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీనిధి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, ఉపా ద్యాయుల ప్రోత్సాహం వల్లనే సాధించానని , ముందుముందు మరింత ప్రతిభను చాటి అందరి ప్రశంసలు పొందుతానని అన్నారు. ఈ కార్య క్రమంలో నారోజు నర్సింహాచారి, చొల్లేటి కుమారస్వామి, బొల్లోజు వెంకటా చారి, బొడ్డుపల్లి భీష్మాచారి, గుంటోజు రామకృష్ణ ,బొడ్డుపల్లి వెంకటాచారి, సొనగంటి రవి, చొల్లేటి మణికంఠాచారి, సంకోజు మణికంఠాచారి, తదితరులు పాల్గొన్నారు.

# మీనయ్య కుటుంబాన్ని మాజీ జడ్పీటిసి పరామర్శ

కట్టంగూర్, మే 13 ప్రభాతవార్త

మండలంలోని మునుకుంట్లకు చెందిన నిమ్మనగోటి మీనయ్య మృతిచెందడంతో శనివారం కట్టంగూర్ మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగి సందర్శించి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గడుసు శంకర్‌రెడ్డి, గడుసు సుధీర్‌రెడ్డి, అయితగోని నర్సింహాగౌడ్, మర్రి రాజరత్నం, గోశిక అంజన్‌కుమార్, నిమ్మనగోటి సైదులు, అయితగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు కుటుంబానికి దైద రవీందర్ ఆర్థిక సహాయం

కట్టంగూర్, మే 13 ప్రభాతవార్త



మండలంలోని ఈదులూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతు గుయ్యం ఎల్లయ్య మృతిచెందడంతో శనివారం ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటనర్సు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు వెంకటనారాయణ, రెడ్డిపల్లి వీరస్వామి, బండారు ఎల్లయ్య, మహేష్, నిమ్మనగోటి వెంకన్న, బాలకృష్ణ, నల్లమాద రవి, గొలుసుల శివ, సాయి, నల్లమాద ఉపేందర్, శ్రీను, యూసూఫ్, నక్షత్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ అమ్మాయిలకు కళాశాల హాస్టల్ ఏర్పాటు చేయాలిః ఎస్ఎఫ్ఐ

హాలియా, ప్రభాతవార్త. మే 13ః




హాలియా పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అమ్మాయిల కోసం కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి కొర్రె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చశ్త్రారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నాగార్జునసాగర్ డివిజన్ 6 మండలాల్లో ఉన్న గిరిజన, బీసీ, ఎస్సీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువుల కోసం నల్లగొండ , మిర్యాలగూడ, దేవరకొఇండ ఇతర దూర ప్రాంతాలకు వెళ్లి హాస్టల్లఓ ఉండి చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎంత మంది ప్రజాప్రతినిధులు మారినా పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులపై దృష్టి సారించలేదని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకొని అమ్మాయిల కోసం ప్రత్యేకంగా హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో అందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షులు జగదీష్, అనుముల మండల కమిటీ సభ్యులు షేక్ జానీ, అలేటి చందు, కడారి నాగరాజు, హరికృష్ణ, సంపత్, బీమా తదితరులు పాల్గొన్నారు.

## వెంకిర్యాల శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ పున నిర్మాణం కోసం విరాళం

బీబీనగర్, మే 13 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనర్సింహా స్వామి స్వామి ఆలయ పున నిర్మాణం కోసం గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఆలయ మూల విరాట్ నిరా ్మనం కోసం సమకూర్చిన రూ.2.16 లక్షలను అధ్యక్షులు పూస జహంగీర్, ప్రదాన కార్యదర్శి కుంభం సాలయ్యలు ఆలయ కమిటీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, సోము రమేష్, బడ్బీకార్ రాజేశ్వర్, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, ఇటుకల శంకరయ్య, వార్డు సభ్యులు కట్ట బాలమని, మడుపు రాకేష్, ఆరెపెద్ద ఇస్తారి, బోళ్ల పెద్దులు, కట్ట రమేష్, తత్తరి శివరాజ్, నాశబోయిన బాలనర్సింహా, శివరాజ్, గోపాల్, ఇస్తారి, భానుప్రసాద్ తదితరులున్నారు.

## రానున్న ఎన్నికల్లో తెంగాణలో సైతం కాంగ్రెస్‌దే హావా : డిసిసి అధ్యక్షులు కుంభం

బీబీనగర్, మే 13 ప్రభాతవార్త



కతెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక తరహాలోనే కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఫలితాలు వస్తాయని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం వెలువడిన కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం హర్షం వ్యక్తం చేస్తూ బీబీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పంజాల రామాంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు చెరుకు అచ్చయ్యగౌడ్, సందిగారి బస్వయ్య, గోళి నరేందర్‌రెడ్డి, పంజాల పెంటయ్య, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, పంజాల వెంకటేశం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దం వాసుదేవరెడ్డి, గూడూరు నిఖిల్‌రెడ్డి, దూడల మధు, కొలను నిఖిల్‌రెడ్డి, సోమ శివ, రాములు తదితరులున్నారు.

## అట్టాహాసంగా ఆంజనేయస్వామి జయంతి వేడుకలు ప్రారంభం

చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు శనివారం అట్టాహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో గణపతిపూజ, హోమం, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామికి అలంకరణ, విశేషపూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్, ఆలయ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్, బొబ్బిళ్ల రాజేందర్, చెరుకు లింగస్వామి, బాలగోని గణేష్, వరకాల రాము, టి.నర్సింహా, చెరుకు రాజు, సుర్వి సూర్య, మంచికంటి భాస్కర్‌గుప్తా, సోమవరపు సత్తయ్య, కొండూరి వెంకటేశం, బొంగు రమేష్ తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో కాంగ్రెస్ సంబూరాలు

చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త



కర్ణాటక రాష్ట్రంలో శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నిల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల చౌటుప్పల్‌లో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల ఆద్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు బాణా సంచాలు కాల్చి పార్టీ కార్యాలయం ముందు మిఠాయిలు పంపిణీ చేశారు. రానున్న తెలంగాణ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక తరహాలోనే ఫలితాలు అనుకూలంగా వస్తాయన్నారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, దోర్నాల శ్రీనివాస్, పన్నాల రాజిరెడ్డి, విక్రమ్, నాగరాజు, శేఖర్, నాగరాజు, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీను, అచ్చయ్య, యూసుఫ్, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, గోపాల్, కృష్ణ, లింగస్వామి, ఊదరి శ్యామ్, శ్రీనివాస్, రాంబాబు, బోయ ఆనంద్, మహేష్, వెంకటేశం, చింతల రాంరెడి , లగ్గోని వెంకటేశం, కందగట్ల చరణ్ తదితరులున్నారు.

## అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ లయన్స్ క్లబ్ పూర్వ అద్యక్షులు, దేవి కేబుల్ అధినేత పోలోజు శ్రీనివాసచారి-శ్రీలతల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్థానిక అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలో అనాధలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధలకు తమవంతు సహాయంగా సహకారం అందిస్తామన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో లయన్స్ క్లబ్ ప్రతినిదులు దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, కాసుల వెంకటేశం, బొబ్బిళ్ల మురలి, మొగుదాల రమేష్‌గౌడ్, ఉప్పు ఆంజనేయులు, సిల్వేరు మంగయ్య, కొసనం రాంరెడ్డి, ఎండి.అతహార్‌పాషా, కామిశెట్టి భాస్కర్‌గుప్తా, చంద్రశేఖర్, గట్టు శంకట్, తిరందాసు జగన్నాథం పోలోజు శ్రీనివాసచారి(శ్రీరాం) తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబూరాలు

సంస్థాన్‌నారాయణపురం, మే 13 ప్రభాతవార్త



కార్నాటక రాష్ట్రంలో వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ అద్యక్షులు ఏపూరి సతీష్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య, చిలివేరు నర్సింహా, జక్కిడి చంద్రారెడ్డి, ఐతరాజు చంద్రయ్య, హరి, స్వామి, ఐతగోని సుభాష్, ఎర్రోళ్ల రాములు, ఏపూరి శివయ్య, నాగదేవతల నర్సి, మల్లేశం, జక్కలి శ్రీశైలం, వానమోని వెంకట్, వెంకటేష్‌గుప్తా, సత్తయ్య, రాసమల్ల వెంటకయ్య తదితరులున్నారు.

## విద్యార్థిని సన్మానించిన సిపిఐ నాయకులు

హుజూర్‌నగర్ మే 13 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ధూళిపాల శ్రీనివాస్ వాణిల కుమారుడు ధూళిపాల లోకేష్ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూప్‌లో470 మార్కులకు గాను 463మార్కులు సాధించినందుకు అభినందిస్తూ సిపిఐ రా ష్ట్ర కమిటి సభ్యులు గన ్న చంద్రశేఖర్, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, సిపిఐ హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా నాయకులు జడ శ్రీనివాస్, జడ వెంకన్నలు లోకేష్‌ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ స ందర్భంగా గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ విదా ్యర్థులు బాధ్యతతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, భారతదేశానికి యువతే బలమని, విద ్యద్వారానే అభివృద్ధి జరుగుతుందని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి తమ లక్షా ్యలను సాధించుకోవాలనా ్నరు.

## మేళ్ళచెరువులో కాంగ్రెస్ సంబరాలు

మేళ్ళచెరువు మే 13 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ అఖండ మెజార్టీతో గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ మండలశాఖ ఆధ్వ ర ్యంలో ఉత్సాహభరితంగా సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి ర్యాలీ నిర్వ హించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమాలలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డితోపాటు భారీసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు

చండూరు,13మే, ప్రభాతవార్త:



చండూరు మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 వ తేదీ సోమవరం నుండి 17 బుధవారం వరకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడతాయని ఎంపిడివో యాకూబ్ నాయక్ ఒకప్రకటనలో తెలిపారు. ఆటల పోటీలకు ప్రతి గ్రామ పంచాయితీ నుండి ఉత్సాహవంతులైన క్రీడాకారులు 15 సంవత్సరాలనుండి 36సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. కబడ్డీ, ఖోఖో ,వాలీబాల్, ఫుట్‌బాల్ ,అథ్లెటిక్ రన్నింగ్100,400మీటర్‌స షాట్‌పుట్, లాంగ్ జంప్ తదితర పోటీలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

# కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయి

**- రాబోయే రోజుల్లో సిఎం కెసిఆర్‌పై జనం తిరగబడుతారు**

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య**




పెద్దపల్లి, ప్రభాతవార్త: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారమని, అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే తెలంగాణలో రిపీట్ అవుతాయని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య అన్నారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కన్నడలో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాల్లో పెను మార్పులను తీసుకు వస్తుందని తెలిపారు. బిజెపి చేస్తున్న తమ రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. ఫిరాయింపులు, పార్టీలను చీల్చడం బిజెపికి అలవాటని ఆరోపించారు. తెలంగాణలో కూడా తీవ్రమైన అవినీతి పెచ్చు పెరిగిందని, 40శాతం అవినీతి కర్ణాటకలో జరిగిందని, ఇక్కడ అంతకంటే భయంకరమైన అవినీతి ఉందని, ఇక్కడ రాచరికపు పోడకలు, నియంత పోడకలు పెరిగిపోయాయని అన్నారు. టిఆర్ఎస్, బిజెపికి లాభం చేయడానికి కర్ణాటక ఎన్నికలలో రాజకీయ కుయుక్తులు పన్నిందని, ఎన్నికల అనంతరం బిజెపికి జెడిఎస్ మద్దతు ఇచ్చేలా చేశారని, కర్ణాటకలో బిఆర్ఎస్ ఎందుకు పోటీ చేయలేదని, జెడిఎస్‌కు మద్దతు ఇచ్చి జెడిఎస్‌ను బిజెపికి మద్దతు ఇచ్చేలా ప్లాన్ చేశారని అన్నారు. ఎంఐఎం పార్టీ మొదట 15 నియోజక వర్గాలలో పోటీకి సిద్ధమయ్యి తరువాత 2 నియోజక వర్గాలకు మాత్రమే పరిమితం చేశారని, ఇది జెడిఎస్‌కు లాభం చేయడానికే తప్పా మరో రాజకీయం కాదని అన్నారు. బిజెపి అవినీతిపైన 40శాతం కమీషన్ పనులపైన ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని, బిజెపి అవినీతి, నియంత రాజకీయాల పట్ల అక్కడ జనం తిరగబడ్డారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కెసిఆర్ పాలనపై జనం తిరగబడుతారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు తెలంగాణలో పట్టం కడుతారని అన్నారు.

# కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు రాహుల్ జోడో యాత్ర, ఖర్గే చరిస్మా ముఖ్య పాత్ర


**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ - గెలుపు పట్ల గోదావరిఖని చౌరస్తాలో ఘనంగా సంబురాలు**



గోదావరిఖని, ప్రభాతవార్త: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు రాహుల్ గాంధీ జోడో యాత్ర, ఖర్గే చరిస్మా ముఖ్య పాత్ర పోషించిందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం పట్ల ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం ఘనంగా సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జనక్ మాట్లాడుతూ ఇదే స్పూర్తితో దేశంలో త్వరలో జరిగే నాలుగు రాష్ట్ర ఎన్నికలు ముఖ్యంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అంతేగాకుండా జిల్లా మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇన్‌ఛార్జిగా ఉన్న అన్ని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ముమ్ముందు కూడా దేశంలో ఇక బిజెపి పార్టీకి చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని, ఈ గెలుపు ఒక్క కాంగ్రెస్ పార్టీది కాదని, కర్ణాటక ప్రజలందరిదని గుర్తు చేస్తూ ఒకానొక దశలో ఎప్పటిలాగే బిజెపి అగ్ర నాయకత్వం మత బాణాన్ని వదిలిన, స్వయంగా అమిత్ షా, నడ్డాలు బెదిరించిన, మోడీ మొసలి కన్నీరు కారుస్తూ రోడ్ షోలు చేసిన కూడా కర్ణాటక ప్రజలున అదరక, బెదరక, విజ్ఞతతో, ఒర్పుతో తమ ఓటు ద్వారా బిజెపి పార్టీకి సరైన సమయంలో సరైన విధంగా బుద్ధి చెప్పారని, తెలంగాణలో కూడా బిజెపికి అంటకాగుతున్న కెసిఆర్ అవినీతి పాలనను కూడా ఇక్కడి ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, లక్ష్మీపతి గౌడ్, సదానందం, అక్బర్ అలీ, మనోహర్, శ్రీనివాస్, పోచయ్య, మహేష్ బాబు, సత్యనారాయణ, మార్కండేయ, అల్లావుద్దీన్, సాగర్, కుమారస్వామి, మల్లయ్య తదితరులున్నారు.

# వకీలుపల్లి గని ఉద్యోగులను అభినందించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ2 ఏరియాలోని వకీలుపల్లి గని ఉద్యోగులను ఏరియా జిఎం ఎ.మనోహర్ అభినందించారు. వకీలుపల్లి గనిలో కంటిన్యూస్ మైనర్ ప్రారంభమైనప్పటి నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణీత లక్ష్యాలను మంచి ఉత్పత్తిని సాధిస్తూ ఆర్జీ 2 ఏరియా లక్ష్యాలలో తమవంతుగా కృషి చేస్తుందని అభినందనలు తెలియజేశారు. ఇంతటి ప్రగతి సాధించడానికి కారణమైన గని మెనేజగర్ రవి కిరణ్‌కు జిఎం ఎ.మనోహర్ శనివారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే స్ట్రాటా బంకర్ నిర్మాణం అనుకున్న సమయంలో పూర్తి చేసి వినియోగంలోకి తేవడం మామూలు విషయం కాదని అన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. భూగర్భ గనిలో వంద శాతానికి పైగా ఉత్పత్తి సాధించడం అభినందించదగ్గ విషయమని, ఇదే స్పూర్తితో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని వారు అన్నారు. కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ మెనేజర్ పి.రవికిరణ్, గ్రూప్ ఇంజనీర్ బి.చంద్రశేఖర్, అసిస్టెంట్ మెనేజర్ వి.తిరుపతి, ఫిట్ ఇంజనీర్ కె.జలపతి, సర్వే ఆఫీసర్ ఎండి.రెహామత్ అలీ, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

# వకీలుపల్లి గనిని సందర్శించిన డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని బెంగళూర్ రీజియన్ మైనింగ్ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ ఐ.సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గనిలో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ 6ఎల్‌హెచ్‌డి సెక్షన్ పని స్థలాల వివరాలను ఈ సందర్భంగా డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెనేజర్ పి.రవికిరణ్, గ్రూప్ ఇంజనీర్ బి.చంద్రశేఖర్, అసిస్టెంట్ మెనేజర్ వి.తిరుపతి, ఫిట్ ఇంజనీర్ కె.జలపతి, సర్వే ఆఫీసర్ ఎండి.రెహామత్ అలీ, సంక్షేమాధికారి ఓంకారి బాబు, సీనియర్ అండర్ మెనేజర్ సిహెచ్.మధూకర్ రెడ్డి, టి.అజయ్‌కుమార్ తదితరులున్నారు.



# క్రీడా పోటీల్లో తమ పేర్లను నమోదు చేసుకోండి

**- మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్**



చొప్పదండి ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కప్పు 2023 క్రీడా పోటీలలో పాల్గొనే పట్టణానికి చెందిన యువతి యువకులు ఈ నెల 14 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహిస్తారని మండల స్థాయి కబడ్డి, ఖోఖో, వాలీబాల్, ఆటల పోటీలను నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 14న మధ్యాహ్నం 3 గంటలలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నతపాఠశాలలో సంప్రదించాలని కోరారు. ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ సెల్ నెం. 8328476506 ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని తెలిపారు. 14న ఎంపికైనా పట్టణ జట్లను ఈ నెల 15 న మండల స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని యువతి యువకులు వినియోగించుకోవాలని కోరారు.

# పది ఆణిముత్యాన్ని అభినందించిన మాజీ ఎంపి వివేక్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి తోట కీర్తన పదవ తరగతి వార్షిక ఫలితాలలో పది జిపిఎ కైవసం చేసుకోవడంతో మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క గాలన్న అభినందించారు. ఈ మేరకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. విద్యారంగంలో రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలిమికుంట ఎంపిటిసి తోట కోటేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొంతిసారపు సంపత్, ఒబిసి అధ్యక్షులు పెద్ది వీరేశం, బూత్ అధ్యక్షులు కంకణాల సాయి వరుణ్ రెడ్డి, రామకృష్ణ విఠల్, మహేందర్ రెడ్డి, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు లింగంపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ప్రిన్సిపాల్‌ను అభినందించిన ఎమ్మెల్యే సుంకె




చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోల రమేష్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు విద్యశాఖ ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలు పదవ తరగతి వార్షిక ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించి విద్యార్థులు విజయ కేరటాన్ని ప్రిన్సిపాల్‌ను, ఆదర్శ ఉపాధ్యాయ సిబ్బంది దిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వెస్తున్నందుకు అభినందిస్తూ విద్యార్థులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్, చాకుంట సర్పంచ్ పెద్ది శంకర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

*నడిగూడెం, మే 13 ప్రభాతవార్త*



కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారీ ్ట స్థానాలు గెల్చుకుని అధికారం హస్తగతం చేసుకోవడంతో సూర్యాపేట జిల్లాలోని పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మతద్వేషాలు రెచ్చ గొట్టి లబ్ది పొందాలని చూసిన బిజెపికి కర్ణాటక ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. భారత దేశం మత ప్రమేయం లేని లౌకిక రాజ్యం. ఈ క్రమంలోనే మతాలను ప్రేరేపించడం సరైంది కాదంటున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిల నాయ కత్వంలో పార్టీ శ్రేణులు విజయోత్సవాలు నిర్వ హించారు. కోదాడలో మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆధ ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చారు. సీ ్వట్లు పంపిణీ చేశారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమంటున్నారు కాంగ్రెస్ నేతలు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణపై ప్రభావం చూపుతాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ రానున్న ఎన్నికల్లో విజయదుందుబి మోగిస్తుందని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర, కర్ణాటకలో ఆయన చేసిన ప్రచారం అదే విధంగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, కాంగ్రెస్ నాయకులు ప్రియాంక గాంధీ చేసిన ప్రచారం కాంగ్రెస్‌కు అనుకూల ఫలితాలు ఇచ్చాయని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో సూర్యాపేట జిల్లాలోని కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అనుకూల పవనాలు వీస్తున్నాయని, ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని, నవంబర్, డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో అధికారం హస్తగతం చేసుకుంటామనే ధీమాతో ఉన్నట్లు కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

# బిఆర్‌ఎస్‌పై పూర్తి భరోసాతో పార్టీలో చేరికలు

*కోదాడ రూరల్, మే 13 ప్రభాతవార్త*


బిఆర్‌ఎస్‌పై పూర్తి భరోసాతో పలు పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలం విజయ రాఘవపురం గ్రామానికి చెందిన బుడిగ జంగాల సంఘం మండల అధ్యక్షుడు వస్త్రాం వెంకన్న తదితర 20 కుటుంబాలు బిఆర్‌ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ వారికి పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కష్టపడే వారికి ప్రతి స్థాయిలో గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేసు ్తన్న సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు. కెసిఆర్ నాయకత్వంలో సబ్బండ కులాలకు సముచిత స్తానం లభిస్తుందని ఆయన తెలిపారు. బుడిగ




జంగాల కులస్తులకు దళిత బంధు పథకం ద్వారా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, సర్పంచ్ యశోద రమేష్, ఉపసర్పంచ్ లింగారావు, గ్రామశాఖ అధ్యక్షులు కోటయ్య, బిఆర్‌ఎస్ నాయకులు హనుమంతు, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

*నడిగూడెం, మే 13 ప్రభాతవార్త*



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని హస్తగతం చేసుకోవడంతో మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజ యోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి గుండు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. జరగబోయే పార్లమెంట్, తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. మత రాజ కీయాలకు పాల్పడే ఏ పార్టీకైనా కర్ణాటకలో జరిగిన పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పట్ల ప్రజలు విశా ్వసం కోల్పోయారన్నారు. ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫల మయ్యారన్నారు. సామాన్య ప్రజల జీవనం భారంగా తయారైందన్నారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కరివిరాల సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, కాంగ్రెస్ నాయకులు సోమయ్య, తిరుపతమ్మ, రేపాల పురుషోత్తం, గోవర్ధన్, చిరంజీవి, యలకా వెంకటరెడ్డి, విజయ్, భిక్షం, కంభంపాటి శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

*మునగాల, మే 13 ప్రభాతవార్త*

రైతులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం నిలిచిందని, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని బిఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాడా ్వయి ప్రాథమిక సహకార పరపతి సంఘం పరిధిలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతుకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసు ్తందని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసే విషయంలో కొంత జాప్యం జరుగుతుందని రైతులకు విన్నవించగా సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి రవాణా విషయంలో జాప్యం లేకుండా, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి చెవుల లక్ష్మయ్య, వీరంరెడ్డి లింగారెడ్డి, పత్తిపాక లక్ష్మీనారాయణ, రావి రవి, జిల్లేపల్లి వంశీ, మచ్చ వెంకటేష్, గుండు సతీష్, యుగంధర్‌రెడ్డి, డి. లింగయ్య తదితరులు పాల్గొనా ్నరు.



## హనుమాన్ జయంతిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

*కోదాడ టౌన్, మే 13 ప్రభాతవార్త*



పట్టణంలోని వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవంతో పాటు హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య తెలిపారు. శనివారం ఆలయం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించి అనంతరం హనుమాన్ జయంతి ఉత్సవాల కర పత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆదివారం ఉదయం తెల్లవారుజాము నుండి సా ్వమి వారికి ఆకు పూజ, అభిషేకాలు, హనుమాన్ హోమం, మహా నివేదన, అన్నప్రసాదం, సాయంత్రం నాలుగు గంటలకు ఊరేగింపు వంటి కార్యక్రమాలు కన్నుల పండుగగా జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలి పారు. అభయాంజనేయస్వామి ఆలయం ప్రతిష్టించిన నాటి నుండి నేటి వరకు 40 వేల మంది భక్ ్తలకు దాతల సహకారంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోట తిరుపతయ్య, ఉపాధ్యక్షులు పోతుగంటి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ బ్యాటరీ చారి, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

*కోదాడ టౌన్, మే 13 ప్రభాతవార్త*



దేశంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కోశాధికారి గరిణె శ్రీధర్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో విజయం సాధించడం పట్ల జరిపిన సంబరాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కర్ణాటకలో వచ్చిన ఫలితాలే రేపు దేశవ్యాప్తంగా పునరావృతం అవుతాయని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం అధికార బలం చూపించినా ఓటర్లు సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ వైపు నడిచారన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, కొల్లా కోటిరెడ్డి, కర్రి సుబ్బారావు, బాల్‌రెడ్డి, షాబుద్దీన్, లంకెల నిరంజన్‌రెడ్డి, డేగ శ్రీధర్, బాగ్దాద్, బాజాన్, కోటేశ్వరరావు, రవినాయక్, ఖాజాగౌడ్, సైదిబాబు, శోభన్, ముస్తఫా, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు ఖాయం

*నడిగూడెం, మే 13 ప్రభాతవార్త*

జరగబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ నాయకుడు, నడిగూడెం ఎంపిటిసి గుండు శ్రీనివాస్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడం పట్ల హర్షం ప్రకటించారు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. రాహుల్ నిర్వహించిన భారత్ జోడో యాత్ర మంచి ఫలితాలనిచ్చిందన్నారు. రాష్ట్రంలో రాచరిక పాలనకు స్వస్తి పలికి ప్రజాస్వామ్య పరిపాలన అందించేందుకు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

పెద్దవూర, మే 13 (ప్రభాతవార్త):

కర్ణాటక రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించి ప్రభుత్వ ఏర్పాటు కంటే అత్యధిక స్థానాలలో గెలిచినందుకు గాను మండల కేంద్రంలో నాగార్జునసాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, ఎంపిటిసి కత్తి మహాలక్ష్మీముత్యాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. బాణసంచా పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కిలారి మురళీకృష్ణయాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు భిక్షం, యూత్ నాయకులు సల్ల హన్మంతరెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్‌రెడ్డి, కోట అంజి, పద్మారెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, పగడాల నాగరాజు, సాగర్, గోవిందరెడ్డి, కాటేపల్లి రవి, తొడిమ సుధాకర్‌రెడ్డి, లింగయ్య, రవినాయక్, దారెడ్డి లింగయ్య, రవినాయక్, దారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాటేపల్లి వెంకటయ్య, ఊరె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ విజయంతో సంబరాలు

మఠంపల్లి మే 13 (ప్రభాతవార్త



కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ మెజార్టీ స్థానాలు గెలుపొంది పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు మండలవ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ఆ పార్టీనాయకులు ప్రధాన రహదారిపై బాణసంచా పేల్చి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్‌పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుపొంది అధికారంలోకిరావడం ఖాయమని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలంగాణలో కూడా భారీ మెజార్టీతో పార్టీని గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక ఫలితాలే తెలంగాణలో పునరావృతం



అడవిదేవులపల్లి మే 13 (ప్రభాతవార్త

కర్ణాటక ఫలితాలే రానున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో పునరావృతం కానున్నాయని మండల యువజన కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గోపగాని హనుమంతు అన్నారు. కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో శనివారం వారి నేతృత్వంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు మండలకేంద్రంలో కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాణసంచా కాల్చి స్వీట్లు పంచి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీగా బయలుదేరి విజయోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ జోడోయాత్ర ప్రభావంతో కర్ణాటకలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి రామ్మూర్తి, శీలం వీరాంజనేయులు, అన్నెబోయిన మల్లికార్జున్, బోయిన సైదయ్య, గంధె

## రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయి: ఎమ్మెల్యే

ఆలేరు, మే 13, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు క్లస్టర్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో క్లస్టర్ ఇంచార్జి మామిడాల అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి లు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వచ్చినాక రాకముందు ఏవిధంగా జరిగిందో చూడాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చినాక వ్యవసాయం మూడింతలు పెరిగిందని త్వరలోనే గృహ లక్ష్మీ పథకం కూడా అమలు చేస్తామని ఇల్లు లేని నిరుపేదలకు అర్హులకు అందచేస్తామని తెలంగాణ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతుముగా సాగు నీరు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రైతులకు ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా లాంటివి అంద చేస్తున్నారని ప్రశ్నించిన వారిపై ఈడీ కేసులు పెట్టి మోదీ ప్రభుత్వం వేధింపులకు గురి



చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, డైరెక్టర్లు గవ్వల నర్సింహులు, మారుపెల్లి బిక్షపతి, ఎంపీటీసీ జూకంటి అనురాధ, అనిల్, పట్టణ సెక్రెటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణ, మామిడాల బాను, కెమిడి సిద్దేశ్వర్, గ్రామసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలలో రానున్న మార్పుకు నాంది

పెన్‌పహాడ్, మే 13, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్‌రావు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం వెలువడిన కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయ బేరి మోగించడం వల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచినీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయయన మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో రానున్న మార్పుకు నాంది అని ఆశ భావన వ్యక్తం చేస్తూ, కర్ణాటక ఎన్నికలలో గెలుపుకు కృషి చేసిన సోనియా, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ, సిద్దరామయ్య, డీకే శివకుమార్, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ



అపూర్వ విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నరేష్, సైదులు, దొంతగాని వెంకన్న, బెల్లం కొండ నాగభూషన్, సైదిరెడ్డి, బండి చెన్న కృష్ణారెడ్డి, బండి వీరారెడ్డి, శ్రీను, లింగయ్య, మధు, సత్యనారాయణరెడ్డి, బచ్చలకూరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో ఎర్రచెరువులో చేపలు మృతి

పెన్‌పహాడ్, మే 13, (ప్రభాతవార్త):

మండలంలోని లింగాల గ్రామానికి చెందిన ఎర్ర చెరువులో అనుమానస్పద స్థితిలో చేపలు మృతి చెందిన సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది గ్రామానికి చెందిన మత్స్యకారులు అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్దికాలం క్రితం చేప పిల్లలను అందించగా వాటిని చెరువులో పోసి పెంచుతూ ఆచెరువును కొందరు గుత్తే దారులకు కొంత మొత్తానికి పాట రూపంలో లీజుకు ఇవ్వగా గుత్తెదారులు ప్రభుత్వం అందించిన చేపలతో పాటు మరికొంత మేలురకం చేపలను పెంచుతుండగా అవి సుమారు 3 నుండి 4 లక్షల వరకు పెట్టుబడి పెట్టామని ఎవరో కొందరు కావాలనే చెరువులో విశప్రయోగం చేసి 4 నుండి 5 టన్నుల చేపలు మృతి చెందడానికి కారకులై ఉంటారని గుత్తే దారులు ఆవేదన చెందుతున్నారు. విశప్రయోగం జరగక పోతే చేపలతో పాటు పాములు ఎలా చనిపోతాయని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన గత మూడు రోజుల క్రితమే



జరిగి ఉంటుందని గత రెండు రోజులుగా చెరువులో ఉన్న చేపలన్నీ మృతి చెందాయని గుత్తే దారులు ఆందోళనకు గురౌవుతున్నారు. తమకు సుమారు 6 లక్షల పంట నష్టం సంబవించిందని మీడియాతో తమ గోడు వెళ్లబుచ్చారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయ్యగా చెరువును పరిశీలించి వెళ్లినట్లు తెలిపారు. చెరువులో నీరు విషతుల్యం కాకుండా చెరువులోని నీటిలో నీరుసున్నం జల్లించినట్లు గుత్తెదారులు తెలిపారు. కారకులైవరైనా వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వం తమను ఆదుకోవాలని గుతే దారులు కోరుతున్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు

హుజూర్‌నగర్‌టౌన్ మే 13 (ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రం అసెంబ్లీ ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఇందిరాసెంటర్‌లో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సబరాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో వస్తాయని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. అవినీతి, మత తత్వపార్టీలను అన్ని



రాష్ట్రాలలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, మళ్లీ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందన్నారు. కర్ణాటక ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయని ఇదే ఉత్సాహంతో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, చక్కెర వీరారెడ్డి, బాచిమంచి గిరిబాబు, కోతి సంపత్‌రెడ్డి, జక్కుల మల్లయ్య, మల్లమ్మ, ఎస్‌కె.సైదా, కుక్కడపు మహేష్, వల్లపుదాసు కృష్ణ, చిప్పిడి సావిత్రి, సులువ చంద్రశేఖర్, ఉద్దండు, బంటు సైదులు, శాసనాల నాగసైదులు, చింతకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

నల్లగొండ టౌన్, మే 13 (ప్రభాతవార్త)

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ సెంటర్‌లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ మాట్లాడుతూ కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయం సాధించిందన్నారు. ఇతర పార్టీలు ఎన్ని విధాలుగా ప్రలోభపెట్టినా ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి అత్యధిక స్థానాలు గెలిపించారన్నారు. ఎన్నికల్లో మతతత్వ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కర్ణాటక ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఖచ్చితంగా విజయం సాధించి అధికారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, జహంగీర్, ముంతాజ్, ఇబ్రహీం, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, నాంపల్లి నరసింహ, బచ్చన్నగూడెం నరసింహ, చర్లపల్లి గౌతమ్, పగిళ్ల శివ, నరేష్, నగేష్, నాగరాజు, బండమీది అంజయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఇంతియాజ్, బొజ్జ శంకర్, గాలి నాగరాజు, కత్తుల కోటి, పాదూరి శ్రీనివాసరెడ్డి, మామిడి కార్తీక్, నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, మ్యూజిబ్, గౌస్, వెంకటేశ్వరరావు, మురళి, గోపాల్, జూలకంటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జేపీఎస్‌ల నిరసన ర్యాలీ

నల్లగొండ టౌన్, మే 13 (ప్రభాతవార్త)



జూనియర్ పంచాయితీ కార్యదర్శి బైరి సోని ఆత్మకు శాంతి కలగాలని, జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగు ల్యర్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పట్టణంలో ఎన్‌జి కళాశాల నుండి జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు మానవహారం నిర్వహించి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని గత 16 రోజులుగా శాంతియుత నిరసన దీక్షకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరాలని లేని పక్షంలో విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. దీంతో వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, చనిపోయిన కార్యదర్శుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల పంచాయితీ కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కర్ణాటక ఫలితాలలో అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు

భువనగిరి, (ప్రభాతవార్త) :

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆ పార్టీ కార్యకర్తల ఆనందానికి అవధులు లేవు. సంపూర్ణ మెజార్టీ కాంగ్రెస్ సాధించి అధికారంలోకి రానున్నదని పూర్తి నమ్మకం కలగగానే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్ల మీదకు చేరుకుని మేళతాళాలతో కాంగ్రెస్ జెండాలు చేతబుని నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించి బాణాసంచా పేల్చి పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. సుదీర్ఘ కాలం అనంతరం పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడాన్ని ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తెలంగాణలో విజయం సాధించినంత ఉద్వేగానికి గురై మనస్సు నిండా ఆనందం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తెలంగాణలో కర్ణాటక ఎన్నికల ఫలితాలు పునరావృతమవుతాయి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నూతన ఉత్తేజాన్ని నింపుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సారి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కథలనున్నాయని ఆ పార్టీ నాయకులు అన్నారు.

-యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఆ పార్టీకి చెందిన నాయకులు వేరువేరుగా ర్యాలీలు నిర్వహించి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఆనందంగా సంబురాలు జరుపుకున్నారు. ప్రిన్స్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అఖండ విజయాన్ని కొనియాడుతూ సోనియా రాహుల్ ప్రియాంక గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే నేతృత్వంలో కర్ణాటకలో సిద్దరామయ్య డీకే శివకుమార్ అన్నారు. బీజేపీ నరేంద్రమోదీ చేసే మతతత రాజకీయాలకు ప్రజాస్వామ్యంలో తావు లేదని ఆ పార్టీని కర్ణాటక ప్రజలు తిరస్కరించారని అన్నారు. త్వరలో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ విజయ్ దుందుభి మోగించి అధికారంలోకి రానున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, నక్కల ఆదినారాయణ, మహ్మద్ రఫీ, దిన్నోరి కూర వెంకటేష్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, మహ్మద్ ముజాఫర్, కౌన్సిలర్లు పచ్చల హేమలత, జగన్, నజీమా, సల్లావుద్దీన్, తంగేళ్ళపల్లి శ్రీవాణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పచ్చల హేమలత, జగన్, నజీమా, సల్లావుద్దీన్, తంగేళ్ళపల్లి శ్రీవాణి, మాజీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ముత్త మల్లాన్‌షా, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల వినయ్‌ఫయాజ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, సిరికొండ శివకుమార్, ఐఎన్‌టీయూసీ నాయకులు తుమ్మల రాజు, నరాల మహేష్, ఐలయ్య, అమాలి సంఘం కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు మేళతాళాలతో నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ .. కర్ణాటక ఎన్నికల్లో ఫలితాలు దేశవ్యాప్తంగా రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని అన్నారు. ప్రమతత్వ పార్టీలకు స్థానం లేదని కర్ణాటక ప్రజలు ఓటు ద్వారా బీజేపీకి చెంప దెబ్బ కొట్టారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా దేశ ప్రజలు ఉన్నారని అన్నారు. తెలంగాణలో సైతం కాంగ్రెస్ సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ఆ దిశగా రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారని కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన విజయం తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలకు నూతన తీరని కలిగించిందని ప్రమోద్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వీరపాక నరసింహ, బెండ శ్రీకాంత్, పడిగెల ప్రదీప్, వడపర్తి గ్రామసర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, దర్గా హరిప్రసాద్, రాహుల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయోత్సవాలు

మర్రిగూడ, మే 13 (ప్రభాతవార్త)



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనీవిని ఎరుగని స్థాయిలో సీట్లు గెలుపొంది అధికారాన్ని హస్తగతం చేసుకున్నందుకు గాను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్గం నర్సింహగౌడ్, సీనియర్ నాయకులు బండా యాదయ్య, ఇఖ్బాయిల్, మాదగోని కృష్ణయ్య, సిరపంగి శ్రీను, రవీందర్‌రెడ్డి, సురిగి రమేష్, పంతంగి సుధాకర్, భీమనగోని యాదయ్య, కొట్టం శ్రీనివాస్, మాదగోని శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లయ్య, దేవదాసు, ఖదీర్, భిక్షపతి, జీవన్, కృష్ణయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్‌డివో పిడి కాళిందిని

కనగల్, మే 13 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ఎస్. లింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం డిఆర్‌డివో పిడి కాళిందిని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలని, ధాన్యం రవాణాకు ఇబ్బందులు కలగకుండా లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆమె వెంట నిర్వాహకులు ఉన్నారు.

# అర్బన్ కాలనీ బిటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:

రెండు వేల మంది ప్రజలు నివసించే అర్బన్ కాలనీ వాసుల కల ఎట్టకేలకు 30 ఏళ్ల అనంతరం తీరనుంది. ఎంతో కాలంగా ఆ కాలనీకి రోడ్డు సౌకర్యం లేక రైల్వే గేటు దాటి వెళ్లే పరిస్థితుల్లో ఎన్నో ప్రమాదాలు జరిగి ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. గతంలో ఏ పార్టీ నాయకుడికి మొరపెట్టుకున్న సమస్య పరిష్కరించలేదు. కానీ నేడు స్థానిక ఎమ్మెల్యే కాలనీ ప్రజల సమస్యలను ఆకళింప చేసుకొని పరిష్కరించాలని సంకల్పంతో రోడ్ ఏర్పాటుకు కావలసిన భూమిని ల్యాండ్ అక్విజేషన్ పద్ధతిని తీసుకొని భూమి యజమానులకు రూ.1 కోటి55 లక్షల 86 వేలతో అందజేసి రోడ్డు మార్గానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఎమ్మెల్యే ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉండి జెసిబిలతో బిటి రోడ్డు పనులు ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.



ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ చిన్న స్వాతి మహేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, మాజీ అధ్యక్షులు గోమారి సుధాకర్‌రెడ్డి, రాచమల్ల రమేష్, వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, కుశంగుల ఎల్లమ్మ, రాజు, నాజియా, రెహమాన్, జహంగీర్, కడారి ఉమాదేవి, వినోద్‌కుమార్, వారం సూరజ్, నువ్వుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఫలితాలపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

చండూరు,13మే, ప్రభాతవార్త:



కర్ణాటక ఫలితాలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మ్రోగించడంతో చండూరు పట్టణ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టిపిసి ప్రధాన కార్యదర్శి,అదేవిదంగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చలమల కృష్ణారెడ్డి ఆదేశానుసారం చండూరు మండల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి బాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో పెద్దఎత్తున బాణాసంచాకాల్చి స్వీట్లు పంపిణి చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల మారయ్య,సాగర్, వంగూరి యాదయ్య, సయ్యద్ జావిద్, అనంత నరసింహ, చొప్పరి లింగయ్య, మల్తుర్కర్ దేవా, ఆవుల అశోక్ యాదవ్, బొమ్మకంటి శేఖర్, నేర్లకంటి రవిసాగర్ ,ఎర్రజెల్ల నాగేంద్రతదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా భావించాలి

దేవరకొండ,13మే, ప్రభాతవార్త:



ప్రస్తుత పరిస్థితులలో సరైన సమయంలో రక్తం అందక చాలామంది చనిపోతున్నారని అలాంటి వారికి అండగా నిలుస్తూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రతి 3నెలలకు ఒకసారి రక్తదానం చేయాలన్నారు. రక్తం అందక ఇబ్బంది పడుతున్నవారి పరిస్థితిని అర్థం చేసుకుని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు.అనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే రవీద్రకుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, జడ్పీటిసి సలహాదారుడు మార్వాకుల సురేష్ గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి, ఆసుపత్రి సూపరిండెంట్ రాములునాయక్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ

నాంపల్లి, మే 13 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని హస్తగతం చేసుకోవడంతో మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. జరగబోయే పార్లమెంట్, తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు.



మత రాజకీయాలకు పాల్పడే ఏ పార్టీకైనా కర్ణాటకలో జరిగిన పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పట్ల ప్రజలు విశా ్వసం కోల్పోయారన్నారు. ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. సామాన్య ప్రజల జీవనం భారంగా తయారైందన్నారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఓడించాలి

చింతపల్లి,13మే, ప్రభాతవార్త:

కర్ణాటకలో బిజెపిని ఓడించినట్లు తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఓడించాలని మాజి ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శనివారం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం పట్ల చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి బాలునాయక్ హాజరై మాట్లాడుతూ కర్ణాటకలో బిజెపిని ఓడించినట్లు తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా,రాహుల్ గాంధీలకు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఇదే స్పూర్తితో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు ఐక్యమై అధికారంకోసం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పిఏసి చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల



నాగభూషణం,చందంపేట పిఏసిఎస్ చైర్మన్ జాలా నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ సలీం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరి పవన్‌కుమార్,కాసారపు శ్రీను, వెంకటయ్యగౌడ్, సంజీవరెడ్డి, గోవిందురవి, అబ్బాస్,పనుగంటి రాములు, గౌరారం ఎంపిటిసి గిరి, కొండల్, రాము, పార్టీ కార్యకర్తలు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన అన్నదాతలు

చింతపల్లి,13మే, ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా కావడంలేదని ఆంధోళన చెంది శనివారం నాగార్జున సాగర్-హైద్రాబాద్ రహదారిపై ధర్నా చేశారు. చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించేందుకు రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. తాలు పేరుతో మిల్లర్లు కొర్రీలు పెడుతూ ఐకెపి కేంద్రం నుండి వెళ్లిన లారీలను దిగుమతి చేసుకోకుండా రోజుల తరబడి మిల్లుల వద్దనే ఉంచుతుండంతో కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిలువలు పేరుకుపోతున్నాయని రైతులు ఆంధోళన వ్యక్తం చేశారు. మిల్లుల్లో దిగుమతికాకపోవడంతో లారీలు రాక కొనుగోలు కేంద్రంలో 5రోజుల నునండి కాంటాకావడంలేదని ఆరోపించారు.



రైతుల ధర్నాతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ బాలకృష్ణ,అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. త్వరిత గతిన వడ్లు కాంటా అయ్యేవిదంగా చర్యలు తీసుకుంటామని రైతులకు హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు. లారీల సంఖ్యను పెంచి కొనుగోళ్ల వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.

## విలీన ప్రాంతాల అభివృద్ధికి కృషి: మున్సిపల్ కమీషనర్

నల్లగొండ టౌన్, మే 13 ప్రభాతవార్త



విలీన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె.వి రమణాచారి తెలిపారు. శనివారం పట్టణంలోని 7వ వార్డు మారుతినగర్‌లో కౌన్సిలర్ మారగోని భవాని గణేష్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన ప్రాంతాలు పట్టణానికి దూరంగా ఉండడం వలన నీటి సౌకర్యం లేదని త్వరలోనే నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అంతే కాకుండా డ్రైనేజి నిర్మాణ పనులు చేపడతామని పేర్కొన్నారు. త్వరలోనే అమృత పథకం 2.0 కింద విలీన ప్రాంతాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పనులను పూర్తి చేపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, ఏఈ రవీందర్, దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న తెలంగాణ ఎడ్‌సెట్

నల్లగొండ టౌన్, మే 13 ప్రభాతవార్త

తెలంగాణ ఎడ్‌సెట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌ను ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్నట్లు ఎడ్‌సెట్ చైర్మన్ ఆచార్య గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. మొత్తం 31,725 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మే 18వ తేదీన మూడు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 12:30 గంటల నుండి 2:30 గంటల వరకు, మూడవ సెషన్ సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం కర్నూలు, విజయవాడ నగరాల్లో పరీక్ష నిర్వహించనున్నటుల తెలియజేశారు. అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్‌లను వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అదే విధంగా అభ్యర్థులు 90 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తూ పరీక్షకు హాజరు కావాల్సిందిగా తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో థర్మల్ స్క్రీనింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుంగతుర్తి 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్తలపై ఉందని మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడలా పని చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని అన్నారు. నూతన ఓటర్ల నమోదుపై బూత్ స్థాయి ఇన్‌చార్జిలు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సోషల్ వారియర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాలలో తీసుకోవాల్సిన అంశాలపై సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, గోపగాని రమేష్‌గౌడ్, గోపగాని వెంకన్నగౌడ్, గోపగాని శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయంపై హర్షం

నూతనకల్ 13 ప్రభాతవార్త

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయంపై శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్



పార్టీకి అఖండ మెజార్టీతో గెలిపించిన కర్ణాటక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. హిమచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగానే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కృష్ణారెడ్డి, వీరన్న, గణేష్, రాజబహదూర్‌రెడ్డి, ప్రసాద్, వెంకన్న, మధుసుదన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరిన స్వాములు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు ఇరుముడి కట్టుకొని శనివారం కొండగట్టుకు బయలుదేరారు. 41 రోజులు అన్నిష్టతో నియమాలతో దీక్షను పూర్తిచేసుకుని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పలుగుల మధు, పోగుల ఆంజనేయులు, పోగుల శ్రీనివాస్, వెంకటేష్, సాయి, మచ్చ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సంబురాలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పొందిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. రానున్నవి కాంగ్రెస్ రోజులేనని దీమా వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్యనారాయణ, వల్లంబట్ల రవీందర్‌రావు, లక్ష్మీదేవి కాల్వ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, చిత్తలూరి సోమయ్య గౌడ్, లింగాల నర్సి రెడ్డి, రాచకొండ రమేష్, నిమ్మనగోటి జోజి, కడారి మల్లేష్, లింగమల్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## వ్యక్తి అదృశ్యం

మిర్యాలగూడ క్రైం, మే 13 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంకు చెందిన సయ్యద్ మోయిజ్(45) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు పట్టణ టూటౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. మూడు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిన మోయిజ్ ఇంట్లో వారికి ఏమి చెప్పకుండా వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. బంధువులను విచారించినా ఫలితం లేకపో వడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మోయిజ్ అచూకి తెలిపిన వారు సెల్: 9014555290కు సమాచారం ఇవ్వాలన్నారు.

## మానసిక ఆరోగ్యానికి యోగా చక్కని పరిష్కార మార్గం

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ఆరోగ్యానికి యోగా చక్కని పరిష్కార మార్గం అని అందుకే నేడు పిల్లలు మొదలు పెద్దల వరకు యోగాకు అంత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని యోగా శిక్షకురాలు సంధ్య కొయ్యడ అన్నారు. భూధాన్‌పోచంపల్లిలో పాటు చుట్టుపక్కల వారికి ఉచితంగా యోగ శిక్షణను అందిస్తున్నారు. పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు యోగ తరగతులు నిర్వహిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది.

## రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండానే ఎగురుతుంది

### -ధనావత్ శంకర్‌నాయక్

తుర్కపల్లి ప్రభాతవార్త:



కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాబోతుందని, బీజేపీ దేశంలో కాలం చెల్లిందని, బీజేపీ చేస్తున్న మతతత్వ రాజకీయాలకు కర్ణాటక ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని, బీజేపీ పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రజల బతుకులు బంగా పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హన్మంత్‌రెడ్డి, మోహన్‌బాబు, ప్రతిభ రాజేష్‌నాయక్, తుర్కపల్లి ఓబీసీ అధ్యక్షులు రామగోని వెంకటేష్‌గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పట్టునాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అసద్ బెగ్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమల్ల వెంకటేష్, మండల నాయకులు మహిపాల్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సురేందర్ నాయక్, పునుపుల సత్యనారాయణ, మండల ఓబీసీ ఉపాధ్యక్షులు ఐలేష్, సంతోష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వల్లేపు రమేష్, బాలుయాదవ్, రాజు నాయకన, నాయకులు మంగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్ర ఫలితాలు బిజెపి మత రాజకీయాలకు చెంపపెట్టు

గుండాల ప్రభాతవార్త:



కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఓటమి మతోన్మాద తిరోమన విధానాలకు చెంపపెట్టు లాంటిదని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో మతోన్మాద విధానాలకు అనుసరిస్తూ దేశంలో ఉన్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతస్థులపై అత్యాచారాలు, దాడులు, ధౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యలో చిచు పెట్టిందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి గెలిచేందుకు బిజెపి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని కానీ ఆ రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా జరిగే అన్ని ఎన్నికల్లో మతోన్మాద బిజెపి ఓటమి లక్ష్యంగా సిపిఎం పనిచేస్తుందన్నారు.

## నాపై అసత్యప్రచారం సరికాదు: కొత్తబాయి సర్పంచ్ జబ్బు యాదయ్య

కొండమల్లేపల్లి, మే 13 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల పరిధిలోగల కొత్తబాయి గ్రామ పంచాయితీలో సరపంచ్ జబ్బు యాదయ్య గ్రామ ప్రజలతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొత్తబాయి గ్రామ అభివృద్ధి కోసం నిధులు రాకున్నా నా సొంత ఖర్చులతో అభివృద్ధి చేశానని కావాలనే కొందరు వ్యక్తులు నాపై అసత్యప్రచారం చేస్తున్నారని మొన్న కొత్బఆయి గ్రామపంచాయితీలోని కుమ్మరిగూడెంలో వేసి సిసిరోడ్డు వేసిన రోజు ఎవరో కావాలని రోడ్డును తొక్కించి నాసిరకంగా ఉన్నాయి అంటూ అప్పుడే రోడ్డు బీటలు పారింది అని నాపై అసత్య ప్రచారం చేస్తున్నారని గ్రామ ప్రజల ముందు వాపోయారు. ఈకార్యక్రమంలో సుదనబోయిన యాదయ్య, దాసరి దుర్గయ్య, పిల్లి కొండల్, దోమల వెంకటయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:



కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈనెల 14వ తేదీ ఆదివారం విశేషమైన రోజు శ్రీ హానుమాన్ జయంతి సందర్భంగా విశేష పూజలు నిర్వహింపబడతాయనీ నిర్వాహకులు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా ఎన్నడూ లేనివిధంగా ఉత్సవాలను ఘనంగా జరుపనున్నట్లు వివరించారు. శనివారం వారు వివరాలు తెలుపుతూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విశేష కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతాయని గణపతి పూజ, పుణ్యాహ వాచనం, ఆష్టోత్తర శత కలశ స్థాపన, పంచామృత అభిషేకము, హనుమాన్ చాలిసా పారాయణములు, సింధూర లేపనము, అలంకరణ, వడమాల సమర్పణ, మహానివేదన, మంగళ హారతి, మంత్ర పుష్పం, నగర సంకీర్తన, పల్లకి సేవ, మహ దాశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ, మహా అన్న ప్రసాదములు జరుగుతాయన్నారు. దాతల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించబడుతున్నట్లు, అన్నదానం కార్యక్రమం సిద్దిపేటకు చెందిన గట్టు సదానందం పద్మావతి కుటుంబ సభ్యులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ అర్చక స్వాములు శ్రీ చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు సకాలంలో అధిక సంఖ్యలో హాజరుకావాలని, వీలైనంతవరకు సాంప్రదాయ దుస్తులు ధరించాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలతో పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు.

## మృతురాలు మాండ్ర లక్ష్మి కుటుంబానికి ఎంపీటీసీ కవిత ఆర్థిక సహాకారం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన మాండ్ర లక్ష్మి నిన్న మరణించగా, విషయం తెలుసుకొని ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి మృతురాలు లక్ష్మికి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5వేల ఆర్థిక సహాకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ నాతిరాజు, మాధ సత్తయ్య, గట్టు శంకర్, గట్టు దశరథ, మాండ్ర నర్సింగరావు, నాతి మల్లిఖార్జున్, క్రాంతి, గడ్డం సతీష్, చేపురి సాయిరాం, గంధమల్ల జగన్, గట్టు శ్రీను, గట్టు శరత్, లోడి ప్రదీప్, బూడిది స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ సత్వరమే పూర్తి చేయాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా సిపిఐ కార్యక్రమం నిర్వహించుకుని శనివారం కంచనపల్లి గ్రామంలో ప్రారంభించుకొని డి.రేపాక, ఆజింపేట, వెల్దేవి, మానాయకుంట, లక్ష్మీదేవికాల్వ, బొడ్డుగూడెం, చౌళ్లరామారం, జానికిపురంలో ముగించుకొని తర్వాత ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోడా శ్రీరాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మండలంలోని సమస్యలు పరిష్కారం దిశగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. పేదల ఇండ్ల స్థలాల కేటాయించాలని, కేటాయించి పక్క భవనలు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డగూడూరు మండలంలోని అన్ని గ్రామాలకు సాగు త్రాగునీరు అందించుటకు శాశ్వత పరిష్కారం బూనాదిగాని



కాలువ ద్వారా నీరు అందించాలని అన్నారు. మండలంలోని ఇసుక అక్రమ రవాణా ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్నికి ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడంలేదని విమర్శ చేసారు. మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై కోట్ల రూపాయలు దండుకుంటున్నారని, అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఇసుకను తరలించవద్దని ప్రజలు ఆందోళన నిర్వహిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, అలాగే ఇసుక మాఫియా దౌర్జన్యాలు పెంచుతున్నారని ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, మానవ హక్కుల పూర్తిగా కాల రాస్తున్నారని అన్నారు.



ఈ మండలంలో అన్ని రకాల అధికారులు ఇసుక తరలింపు సహకరిస్తున్నారని, ఇసుక లోడు లారీలు బస్వాపూర్ రిజర్వాయర్‌కు తరలిస్తున్నట్లుగా బోర్డు పెట్టుకొని అక్రమ ఇసుకను యదేచ్ఛగా కొనసాగించే చర్య నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇసుకకు ఈ ప్రాంతంలో చెక్పోస్టులు పెట్టి ఎన్ని లారీలు ఎక్కడికి వెళ్తున్నాయో రోజువారీగా ప్రభుత్వము లెక్కలు తీయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ వ్యవహారాలన్నిటికీ అధికార పార్టీ పూర్తిగా సహకరిస్తూ వారి అవసరాలను తీర్చుకుంటున్నారని అన్నారు. ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి, రాష్ట్ర పాఈర్ట నాయకత్వంనికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పల ముత్యాలు, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి మాకు వెంకటేష్, బెల్లి నాగయ్య, కుక్‌నూరి సుధాకర్‌రెడ్డి, బెల్లి శ్రీకాంత్, రేఖల హేమలత, సోలిపురం నాగిరెడ్డి, చీమల వెంకటరాములు, వెల్లంల రవి, దప్పు నరేష్, చేడే సోములు, చుక్క ముత్తయ్య, బొబ్బిలి మహేష్, చేడే సురేష్, సుంకనబోయిన విజయ్, భాషబోయిన మల్లేష్, చేడే ప్రమీల, చెడ ఉపేంద్ర, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఘనంగా కంఠమహేశ్వరస్వామి ప్రతిష్టాపణ

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో శుక్రవారం ఘనంగా కంఠమహేశ్వరస్వామి ప్రతిష్ఠాపన నిర్వహించారు. కంఠమహేశ్వరస్వామి దేవాలయం దాతగా గ్రామ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి మధుయాష్కీ గౌడ్ సహకారంతో నిర్మించారు. కంఠమహేశ్వరస్వామి పండుగ 10న బుధవారం నుండి 14 ఆదివారం వరకు గౌడకులస్తుల పూజారులు బెట్టివారిచే పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం యంత్ర ప్రతిష్టాపన చేసి మధ్యాహ్నాం జలాభిషేకంకు బిందెలతో జలాలు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేసి విగ్రహాలు ప్రతిష్ఠాపన చేసారు. గౌడకులస్తులు భక్తి శ్రద్ధలతో కంఠమహేశ్వరస్వామి మాలదారణ వేసుకుని అత్యంత నిష్టతో పండుగ చేస్తున్నారు. శనివారం బోనాలు, గంపలతో నైవేద్యం కులదైవాలకు సమర్పించి ఆదివారం బంధుమిత్రులతో విందు చేయనున్నారు. ఇది నూతన పండుగ కనుక గౌడకులస్తులు అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. 14



ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హాజరవనున్నట్లు సర్పంచ్ అంజయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ దాత నారగోని అంజయ్య గౌడ్, పెద్ద గౌడ్ బండి భద్రయ్య, సార గౌడ్ బొమ్మగాని ఉప్పలయ్య, గౌడ సంఘం ఆలయ కమిటీ పెద్దలు, గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలకు క్రీడా మైదానం సిద్ధం

**రాజాపేట ప్రభాతవార్త:**



ఈనెల 16, 17 తేదీలలో మండల స్థాయి సీఎం కప్ నిర్వహణ నిమిత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపేట మైదానాన్ని సిద్ధం చేశామని, క్రీడల నిర్వహన కార్యదర్శి, పిడి గవ్వల రాములు తెలిపారు. 15 నుండి 36 సంవత్సరాలలోపు ఉన్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రతి గ్రామపంచాయతీ నుండి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, 100 మీటర్, 400 మీటర్ పరుగ పందెం. క్రీడా విభాగాలలో జట్ల వివరములు 14వ తేదీ సాయంత్రం మండల పరిషత్ సూపరిండెంట్‌కి అందజేయాలని కోరారు. క్రీడాకారులు 16నాడు ఉదయం 9 గంటల వరకు మైదానానికి చేరుకోవాలని కోరారు.

# రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**రాజాపేట ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో శనివారం రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 22వ తేదీన భువనగిరి సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిడి రామిరెడ్డి, జమ్మల కృష్ణారెడ్డి, ఎలిమినేటి సుమన్‌రెడ్డి, భీమిడి వెంకటరెడ్డి, మేక సోమిరెడ్డి, రేకులపల్లి తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, జంగారెడ్డి, యాదిరెడ్డి, మల్లారెడ్డి, దేశాయిరెడ్డి, నర్సిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, రెడ్డి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# స్వాతి చికెన్ సెంటర్ కేదారి సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామంలో మరణించిన వరిమడ్ల ఎల్లమ్మ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం శనివారం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వరిమడ్ల ఆంజనేయులు, సట్టు తిరుమలేష, బలరాం, మధు, నాని, ఉపేందర్, కనకయ్య, అవినాష్, హరికిషన్, కర్ణాకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సాయం అందించిన చికెన్ సెంటర్ కేదారికి కృతజ్ఞతలు చెప్పారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

**కొండమల్లేపల్లి, మే 13 ప్రభాతవార్త**



కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడంతో మండల కేంద్రంలో శనివారం టిపిసిసి సభ్యులు, పిఎసిఎస్ ఛైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి ఆదేశానుసారం మాజీ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆపార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక మాదిరిగానే ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకోసం కృషి చేసి రాబోయే ఎని ్నకల్లో సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఎ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, చింత్రియాల పిఎసిఎస్ ఛైర్మన్ జాలె నర్సింహారెడ్డి, ఎంపిటిసిలు రమావత్ జగన్, రమావత్ రాణిరాజునాయక్, జాగటి సుమలతభాస్కర్, సర్పంచ్‌లు కొర్ర లచ్చిరాం నాయక , గడ్డం శ్రీరాములు, ఇస్లావత్ రాకేష్ నాయక్, ఉపసర్పంచ్‌లు ఏకుల సురేష్, మంగ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడిగె శంకర్ గౌడ్, అందుగుల లింగయ్య, ఎండి. ఖదీర్, వరికుప్పల శ్రీను, కొర్ర నాగరాజునాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాభిశిల మహోత్సవానికి సహకరించాలి

**కొండమల్లేపల్లి, మే 13 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని పాతవూరు ఈనెల 15 నుంచి 17వరకు జరిగే బొడ్రాయి మహో త్సవాల్లో భాగంగా నాభిశిల పనులు ము మ్మరంగా సాగు తున్నాయి. శని వారం బొడ్రాయి దగ్గర జరు గుతున్న సిసి పనులను మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేంధర్ రెడ్డి, మారం రవీందర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 17వతేదీన పట్టణంలో బోనాలు తీస్తారని అన్నారు. గ్రామ శ్రేయస్సుకోసం బొడ్రాయి పున: ప్రతిష్టాపన చేస్తున్నందున గ్రామ ప్రజలందరూ సహకరించాలని అన్నారు. గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వారివెంట బూడిద మల్లేష్, రెడ్డి పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్ ముందు ఆత్మహత్యయత్నం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ముందు గుమ్లాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల జగన్ రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు పలువురు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన తోంటి పోచాలుఅనే వ్యక్తి గుమ్లాపూర్ గ్రామంలో భూమిలోకి అక్రమంగా ప్రవేశించి సర్వేను అడ్డుకుని ఇష్టం వచ్చినట్లు బుతూలు తిడుతూ భయాబ్రాంతులకు గురి చేశారన్న ఫిర్యాదుపై విచారణ కోసం గుమ్లాపూర్‌గ్రామానికి చెందిన గుజ్జుల జగన్‌రెడ్డి అతని కుమారుడు గుజ్జుల మహేందర్ రెడ్డిలను పోలీస్‌స్టేషన్‌కు విచారణ కోసం పిలిచారు. ఇద్దరు మద్యాహ్నాం 3 గంటల సమయంలో విచారణకు వచ్చిన ఇరువర్గాలతో మాట్లాడిన తర్వాత పోలీసులు భూమి సమస్యలు ఇంతకుముందు మీ ఒప్పంద ప్రకారం గాని, కోర్టులో గాని పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ నేపథ్యంలో గుజ్జుల జగన్ రెడ్డి అతని కుమారుడు గుజ్జుల మహేందర్ రెడ్డి పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు వెళ్లి స్టేషన్ ముందు బాగంలోతన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి జగన్‌రెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో ఆయన



కొడుకు మహేందర్ రెడ్డి అక్కడే ఉండి మందు తాగవద్దని వాదించకుండా ఉండి తాగుతూంటే చూస్తూ ఉన్నాడు. గమనించిన పోలీస్ సిబ్బంది ఆత్మహత్యయత్నానికి పాల్పడిన జగన్‌రెడ్డిని చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# -భయపెట్టే చర్యలతో మాంటిసోరిలో కుంటు పడుతున్న విద్యా

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కేవలం డబ్బుల కోసమే, వ్యాపార రీత్యా కొనసాగిస్తున్నానని పాఠశాల యాజమాన్యం బహిరంగంగా చెప్పిన మాటలు ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలతో స్పష్టమైపోయింది. అవకాశం ఉన్నచోట విద్యార్థులను అడ్డుపెట్టుకొని ఫేక్ పేరెంట్స్ కమిటీ ద్వారా తల్లిదండ్రులను కేవలం డబ్బులు ఇచ్చే చెట్లుగా పరిగణిస్తున్నారు. మనుషులకు ఇచ్చే గౌరవం కూడా ఇవ్వకుండా కొందరిని బెదిరింపులకు గురి చేస్తూ పాఠశాల యాజమాన్యం తమ ధనార్జన సంవత్సరకాలం నుండి కొనసాగిస్తూ దండుకుంటూనే ఉన్నారు. ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాలు వెలువడిన తర్వాత పేరెంట్స్ ఒక్కసారిగా ఖంగు తిన్నారు. వేలకొద్ది డబ్బులు పోసి తమ విద్యార్థుల భవిష్యత్తుకు ముండ్ల బాటుల వేసామని ఆలోచనలో ఆగ్రహం చెందుతున్నారు. బట్టి పట్టి పరీక్షలు హాజరుకావాలని ఉపాధ్యాయులే చెప్పడం యాజమాన్యం డొల్లతనాన్ని బయటపెట్టింది. డబ్బుల వసూళ్ళలో విద్యార్థులతో అబద్ధాలు ఆడించి అవసరమనుకుంటే కోపగించి తమ పనిని తాము యాజమాన్యం చేసుకుంటూ పోతుంది. హాల్ టికెట్లు ఇచ్చే సమయంలో కూడా తాము చెప్పినంతగా డబ్బులు ఇవ్వకపోతే హాల్ టికెట్లు ఇవ్వమని పిల్లలకు చెప్పడంతో పరీక్షాల సమయంలో పూర్తిగా అయోమయానికి గురై విద్యార్థులు ఒకంత మానసిక ఒత్తిడికి లోనయ్యారు. దీంతో కొందరు ఫెయిల్ కాగా ఉత్తమ ఫలితాలు సాధించాల్సిన కొందరి విద్యార్థులు తక్కువ ర్యాంకులతో సరిపెట్టుకున్నారు. అంతా నా ఇష్టం, నేను చెప్పిందే వేదం, మీ ఇష్టం ఉంటే ఉండండి లేకపోతే లేదు అనే పదాలను వాడుతూ అదేమిటని ప్రశ్నించే వారిని నేరుగా యాజమాన్యం బెదిరించడం, వారికి జిల్లా విద్యాధికారి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల నాయకులు మద్దతివ్వడం తమకు బాధాకరంగా ఉందని పేరెంట్స్ విలేకరులకు తెలియజేశారు. నూతన విద్యా సంవత్సరం 2023-24 ప్రారంభం కాకముందే పాఠశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గత ఏడాది ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోవాలని పేరెంట్స్ జిల్లా విద్యాశాఖ అధికారిని, కలెక్టర్‌ను కోరుతున్నారు. గత ఏడాది పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తే యాజమాన్యం తప్పులు బయటపడతాయని ఉద్దేశంతో ఫేక్ కమిటీని అడ్డుపెట్టుకొని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు.

## కర్ణాటకలో బిజెపికి పట్టిన గతే తెలంగాణలో బిఆర్ఎస్‌కు పడుతుంది

వేములపల్లి, మే 13 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్రంలో అధికార బిజెపికి పట్టిన గతే తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి పడుతుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొల్లాల అమృతరెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మొల్లాల కరుణ జోస్యం చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం



సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అధికార మదంతో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంఎల్‌లెను సంతలో పశువుల్లా కొనుగోలుచేసి పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడంతో తేటతెల్లం అయిందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నట్లు కల్లబొల్లి మాటలతో కాలం గడుపుతున్న అధికార పార్టీల నాయకులకు కర్ణాటక ఫలితాలు కంటికి కునుకు లేకుండా చేయడం ఖాయమన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరమని ఈవిజయం దేశంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రెట్టింపు ఉత్సాహాన్నిస్తుందన్నారు. ఆరునెలల్లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ ప్రజాగ్రహానికి గురై కర్ణాటకలో బిజెపి చూసిన పరాజం పొందడం ఖాయమన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపడం ఎంత కష్టమో గాంధీ కుటుంబాన్ని అవహేళన చేసి ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టాలనుకోవడం అంతే మూర్ఖత్వం అని హితవు పలికారు.

## కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయంపట్ల సంబురాలు

మాడ్గులపల్లి, మే 13 ప్రభాతవార్త



కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపిని చిత్తుచేసి కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల శనివారం జడ్‌పిటిసి పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబురాలు చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా జడ్‌పిటిసి పుల్లెంల సైదులు మాట్లాడుతూ అధికార మదంతో ప్రతిపక్ష పార్టీల గొంతును నొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసిన బిజెపిని కర్ణాటక ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. నీళ్ల నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ సర్కారు హామీలను తుంగలో తొకి 2 నిరుద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుందన్నారు. తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల్లో కెసిఆర్‌కు కర్రుకాల్చి వాత పెట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారన్నారు. కర్ణాటకలో బిజెపికి పట్టిన గతే తెలంగాణలో బిఆర్ఎస్‌కు పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు చింతకుంట్ల వెంకటరెడ్డి, బట్టు మాధవరెడ్డి, ఎరుకల వెంకన్న, మల్లేపల్లి వెంకటరెడ్డి, కోడూరు వెంకటయ్య, కొండయ్య, అశోక్, నాగిరెడ్డి, అయ్యప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మే 18 ఎడ్‌సెట్ పరీక్ష

నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త

తెలంగాణ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష ఈ నెల 18న నిర్వహించనున్నట్లు ఎడ్‌సెట్ చైర్మన్ ఆచార్య గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు మొత్తం 31725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం గం.9 నుండి 11 వరకు, మధ్యాహ్నాం 12.30 నుండి 2.30 వరకు, పాయంత్రం 4 నుండి 6 వరకు మొత్తం 3 సెషన్లలో పరీక్ష నిర్వహించనుండగా, రాష్ట్ర వ్యాప్తంగా 49 సెంటర్లలో, ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, విజయవాడ నగరాల్లో పరీక్షను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 90 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, హాల్‌టిక్కెట్లు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నేడు హనుమాన్ జయంతి ఉత్సవాలు

నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త

శ్రీరాముని పరమ భక్తుడు సంకటహరుడు మారుతి నందన శ్రీ శ్రీశ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను నేడు మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ , మరియు ఆంజనేయ భక్తుల కమిటి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆయన కపకు పాత్రులు కావాలని కోరారు.

## పురుగులమందు తాగి వ్యక్తి బలవన్మరణం

నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి బలవన్మరణం చెందిన సంఘటన శనివారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం గుర్రంపోడు గ్రామానికి చెందిన కొమ్ము సహదేవ్ (33) గత కొంత కాలంగా మండల కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ కేంద్రంలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి చెర్వుగట్టు ఆర్చి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా స్థానిక కామినేని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, 4 సంవత్సరాల కుమారుడు, 1.5 సంవత్సరాల కుమార్తె ఉన్నారు. మృతుని సోదరుడు సుధాకర్ ఫిర్యాదు మేరకు కేఉ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయకేతనం

### మిన్నంటిన పార్టీ శ్రేణుల సంబరాలు

నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త



కర్ణాటక ఎన్నికలలో ఘన విజయం సాధించి పూర్తి మెజార్టీతో ప్రజల మన్ననలను పొంది రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయానికి నాందిగా ఈ ఎన్నికల విజయం పార్టీ శ్రేణులకు ఎంతో ఉత్సాహం కలిగిస్తుందని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కర్ణాటక ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలతో విజయోత్సవాలు జరుపుకుని మాట్లాడారు. కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సమ్మద్, ఐతరాజు వెంకన్న, చంటి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుపట్ల సంబురాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

కర్ణాటన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనల మేరకు కోరుట్ల కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ప్రజా కురుక్షేత్రంలో కాంగ్రెస్ అఖండ విజయం కన్నడిగుల ఆశీర్వాదంతో పాటూ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వం రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా కలిసివచ్చిందన్నారు. సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, తెలంగాణరాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎందరో ప్రముఖ దిగ్గజ నేతలు, కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. బీజేపీ దృష్టి అంతా కర్ణాటక మీదే పెట్టిన కానీ మత రాజకీయాల్ని విద్వేష రాజకీయాలు కన్నడిగులు బొంద పెట్టడమే ఈ ఫలితాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు నయీం, యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు రిజ్వాన్‌పాషా, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, రాజేష్, నాయకులు సత్యనారాయణ, నవీద్, తదితరులు పాల్గొన్నారు.



### కథలాపూర్‌లో...

కథలాపూర్ : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ మార్పు మొదలైందని రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందన్నారు. ఈకార్య క్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, వెలిచాల సత్యనారాయణ, ఎంపీటీసీ పులి శిరీషహరి ప్రసాద్, సర్పంచ్ కున సులోచన శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఉపాధ్యక్షుడు వెగ్యారపు శ్రీహరి, నాయకులు శంకర్, తిరుపతి, సంతోష్, అర్జున్‌గౌడ్, తిరుపతి నాయక్, లింగారావు, తుక్కన్న తిరుపతిరెడ్డి, శేఖర్, శంకర్, మొయినొద్దీన్, లక్ష్మారెడ్డి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



### విజయం సాధించిన రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అనుక్షణం కష్టపడి విజయం సాధించిన రాహుల్‌గాంధీ, ప్రియాకం గాంధీ కష్టం ఊరికే పోలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రబుత్వం అధికారంలో ఉండి చేసిన అవినీతి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు సక్సెస్ అయ్యారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో విజయం సాధించిన విధంగానే రాబోయే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో సైతం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమావ్యక్తం చేశారు.

# రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ రాజీనామా చేయాలి

### - తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ డిమాండ్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

దళితులను అడుగడుగునా అవమాన పరుస్తూ అణిచివేస్తున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన పదవీకి వెంటనే రాజీనామా చేయాలని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ డిమాండ్ చేశారు. శని వారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో జరిగిన రామగుండం నవ నిర్మాణ సభ సందర్భంగా దళితుడైన కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు జరిగిన అవమానం ను దళిత జాతి జీర్ణంచుకోలేకపోతుందని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సొమారపు సత్యనారాయణ, ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండం కార్పొరేషన్‌లో మితిమీరిన జోక్యం చేసుకుంటూ మేయర్లను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. వాళ్లను బానిసలుగా తయారు చేస్తున్నారని అన్నారు. సొమారపు సత్య నారాయణ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మేయర్ కొంకటి లక్ష్మినారాయణను, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న కోరుకంటి చందర్ హయాంలో మేయర్ బంగి అనిల్ కుమార్ దళితులు కాబట్టే కార్పొరేషన్‌ల విషయంలో ఇంత జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి జిహెచ ఎంసి అభివద్ధిలో జరిగే కార్యక్రమాలలో ఎక్కడా కూడా ఎమ్మెల్యేల, ఎంపీల జోక్యాన్ని అను మతించరని, ఆ విధంగా ఇక్కడ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ మరో బాధితుడు చెరుకుతోట శ్రీనివాస్ ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని, ఆర్‌ఎఫ్‌సిఎల్‌బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, వారికి న్యాయం జరిగే వరకు టిఎల్‌పి అండగా ఉంటుందని ఆయన అన్నారు. సమావేశంలో నాయకులు అల్లెపు తిరుపతి, గాజుల రమేష్, పొన్నం రహిత, జి.అఖిల్ వర్మ, కాదాసి సాయి తేజ, నూనె కనకలక్ష్మి, మాటేటి సుగుణ తదితరులున్నారు.



# మృతునికి నివాళులు అర్పించిన కంసాల శ్రీనివాస్

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దేశాయిపేట గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు క్యాదసి చిరంజీవి మృతి చెందడంతో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్పోరేటర్, ఆదార్ స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు కాంసాల శ్రీనివాస్ బౌతిక గాయాన్ని సందర్శించి నివాళులుఅర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల లక్ష్మణ్, గజ్జెల సాయిలు, కల్లెపెల్లి లక్ష్మణ్, గంగస్వామి, బాబు, అంజయ్య, శంకరయ్య, అనుమండ్లు, నర్సింగం, బిఆర్‌ఎస్ నాయకులు సంపతి,అశోక్, మారుమూల్ల సాంబయ్య, తదితరులు పాల్గోన్నారు.

# చిరంజీవి మృతి బాధాకరం

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి మండల పరిధిలోని దేశాయిపేట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు క్యాదసి చిరంజీవి మృతి బాదకరమని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. అయన శుక్రవారం హఠాత్తుగా మరణించడంతో శనివారం ఉదయం బౌతిక గాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అంబేద్కర్ సంఘానికి అందించిన సేవలు గ్రామంలో నిలిచి ఉంటాయని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యమ్రకంలో సర్పంచ్ గుంట రవి, నాయకులు సుద్దాల శ్రీనివాస్, పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గోన్నారు.



# ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 15లోగా పేర్లను నమోదు చేసుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 ఆటల పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న క్రీడాకారులు బృందాలుగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10గంటల లోపను రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. వయస్సు 15 నుంచి 36 సంవత్సరాల మధ్య ఉన్న స్త్రీ, పురుషులు బృందాలుగా ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఫుట్ బాల్ పోటీలో పురుషుల బృందం మాత్రమే పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వయంగా లేదా, ఫోన్ నెంబర్ 9603666444, 7013900093లలో సంప్రదించి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితున్ని పరామర్శించిన కందుల సంధ్యారాణి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం ఎరువుల కర్మా గారంలో ఉద్యోగం కోసం లక్షలాది రూపా యలు ఇచ్చి ఏ ఆధారం లేక ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతున్న బాధితున్ని పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి పరామర్శించారు. శుక్రవారం ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకుతోట శ్రీనివాస్‌ను గోదావరి ఖనిలోని మమత ఆసుపత్రిలో ఆమె శనివారం పరామర్శించారు. అనంతరం బాధితుని భార్య పద్మతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పత్రికా విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కోసం డబ్బులు దళారుల చేతుల్లో పెట్టి డబ్బులు తిరిగి వస్తలేవనే కారణంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకు తోట శ్రీనివాస్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడం బాధాకరమని, శ్రీనివాస్‌కు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఏది ఏమైనప్పటికీ ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల దగ్గర తీసుకున్న దళారులు ఎతంటి వారైనా చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని పోలీసు శాఖను ఆమె కోరారు. అదేవిధంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులు ఎవరూ కూడా మీరు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, కుటుంబాలకు దూరం కాకుండా ఉండాలని ప్రతీ ఒక్కరిని పేరుపేరునా కందుల సంధ్యారాణి కోరారు.

# కర్ణాటక విజయంతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఫలితాలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు శనివారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ హమీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట పటాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు కర్ణాకట విజయం కాంగ్రెస్‌కు శుభసూచికమన్నారు. రానున్నది రాష్ట్రంలో కాంగ్రెస్ రాజ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నుస్రత్, కాంగ్రెస్ నాయకులు ఎడబోయిన ప్రభాకర్, పాపగారి రాజుగౌడ్, జంగం రాజు, తహర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు

*మిర్యాలగూడ రూరల్, మే 13 ప్రభాతవార్త*

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణులు శనివారం విస్తృత సంబరాలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నుంచి రౌండ్ వరకు ర్యాలగీ వచ్చిన నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అధ్వర్యంలో భారీస్థాయిలో కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు ప్రదర్శిస్తూ సాగర్ ప్రదాన రహదారిపై విజయోత్సవ ర్యాలీ చేశారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మోజార్టీతో గెలిపించి సోనియమ్మ, రాహుల్‌గాంధీలకు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్, కౌన్సిలర్లు జాని, రామకృష్ణ, దేశిడి శేఖర్‌రెడ్డి, జలేందర్‌రెడ్డి, నాయకులు సిద్దూనాయక్, నూకపంగ శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, పాతకోటి సుధాకర్, నాగరాజు, సారెడ్డి శంకర్‌రెడ్డి, మోయిజ్, పల్లీ,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం పట్ల పార్టీ శ్రేణులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి రౌండ్ వరకు ర్యాలీగా వచ్చిన నాయకులు కార్యకర్తలు భాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాజీవ్‌విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పించి అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు కృష్ణయ్య మాట్లాడుతూ కర్ణాటకలో బిజెపిని ఓడించినట్లు తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియమ్మ, రాహుల్‌గాంధీలకు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఐక్యమై అధికారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అరీఫ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ సలీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల వెంకన్నయాదవ్, మాలి కాంతారెడ్డి, గౌస్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పుడు కర్ణాటక ...రేపు దేశమంతటా

## రాహుల్ గాంధీ నాయకత్వంలో మళ్ళీ అధికారంలోకి హస్తం

*నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త*

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో హస్తం దేశంలోనే అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించడానికి నాందిగా నేటి కర్ణాటక ఎన్నికల విజయాన్ని చూడోచ్చని , రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడానికి పూర్తి సన్నద్ధతతో ఉందనడానికి నేటి ఫలితాలే ఉదాహరణ అన్ని నార్కట్‌పల్లి మడంల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.కర్ణాటక ఎన్నికలలో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో మండల కేంద్రంలో ఉత్సవాలను నిర్వహించి అందరితో కలిసి బాణాసంచా కల్చి, మిఠాయిలు ప ంచుకుని శుభాకాంక్షలు తెలుపుకుని మాట్లాడారు.ఆది నుండి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక వైఖరిని ప్రజల్లోకి చేరవేయడంలో,ఆయన సఫలమయ్యారని, ఎంతో నిర్మాణాత్మక వ్యూహంతో భారత్ జోడో యాత్ర నిర్వహించి ప్రజల కష్టాలను తెలసుకుని వారికి సరైన న్యాయం చేస్తామని ఆయన ఇచ్చిన హామీలని ప్రజలు నమ్మారని ఉషయ్య అన్నారు.దేశమంతటా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, సీనియర్ నారకులు యానాల రాంరెడ్డి, వడ్డెగోని నర్సింహ్మా, పల్లె నరేందర్ రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, మేడి శ్రీనివాసులు, దోసపాటి కోటయ్య, చిక్కుళ్ళ శివ, సూర ఆంజనేయులు, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, రవి కుమార్, బొడిగె స్వామి, నాగరాజు, జిల్లా చిన్న, మేడి నవీన్, బోడ ప్రవీణ్, శరీఫ్, వెంకన్న, నరేష్, మధుసుధన్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్,బింగి శ్రీను, మహిళా నాయకులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జోరందుకున్న కాంగ్రెస్

*నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త*

కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో రాబోయే తెలంగాణ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అమ్మనబ్రోలు ఎంపిటిసి కొంపెల్లి సైదులు అన్నారు.శనివారం గ్రామ శాఖ అధ్యక్షుడు కావటి పరశురాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు.సంబరాలలో భాగంగా అమ్మనబోలు గ్రామ ప్రధాన కూడలిలో బాణా స ంచా కాల్చి మిఠాయిలు పంచుకుని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై నినాదాలు, పాటలపై నృత్యం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమాలలో మాజి సర్పంచ్ కావటి యాదయ్య, వార్డు సభ్యులు కట్టంగూడు కాటమయ్య, గ్రామ కాంగ్రెస్ పార్ట కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభాపురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

*నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త*

వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ వైశ్య విద్యార్థినీ విద్యార్థులకు అందించే ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం 2023 కార్యక్రమంలో ఇటీవలి ఇంటట మీడియట్ 1, 2 సంవత్సరాలలో 90 శాతం పైగా , పదవ తరగతిలో 9 జిపిఎ పైగా సాధించిన విద్యార్థినీ విద్యార్థులు హెచ్‌టిటిపి://వైశ్యవికాసవేదిక.కామ్/అప్లికేషన్-పార్మ్/ నందు తమ బయోడేటా మరియు అవసరమైన వివరాలతో ఈ నెల 25 లోపు రిజిస్టర్ చేసుకోవాలని వైశ్య వికాల వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులకు ప్రతిభా పురస్కారాలను అందించి 10/10 జిపిఏ సాధించిన వారికి ప్రత్యేక నగదు పురస్కారాలను అందిస్తామని ఆయన తెలిపారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మే 13 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని త రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు మిల్లర్లు పూర్తిగా సహకరించాలి

*నార్కట్‌పల్లి, మే 13 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన వరి ధాన్యాన్ని మిల్లుల్లో లారీలు, ట్రక్కుల నుండి త్వరగా దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు రైస్ మిల్లర్లను ఆదేశించారు.శనివారం ఆయన పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి చిట్యాల, నకిరేకల్ రైస్ మిల్లర్లతో నార్కట్‌పల్లి తహశిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.జిల్లాలో ఉన్నటువంటి అందరు మిల్లర్లు నూరు శాతం ధాన్యం దిగుమతి చేసుకోవాలని, 100 శాతం అయిపోయిన వారు 150 శాతం పూర్తి చేసుకోవాలని ఆయన ఆదేశించారు.లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటాము గానీ రైతులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు.ప్రతి రోజు 200 నుండి 800 బస్తాలు వరి ధాన్యం సెంటర్‌ల నుండి మిల్లర్లకు ఎగుమతి జరుగుతుందని ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ఇంచార్జ్‌లు తక్కువగా ఉన్నటువంటి మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు.జిల్లాలో ఖాళీగా ఉన్న గోదాములను గుర్తించి ధాన్యం నిలువ చేయడానికి గుర్తించామని అన్నారు.ఏపిఎంలు, సూపర్‌వైజర్లు ఆఫీసర్లు విధిగా సెంటర్లను సందర్శించాలని ఆదేశించారు.అదేవిధంగా సెంటర్లకు వచ్చే రైతులకు ఎండలనుండి రక్షణగా త్రాగు నీరు, నీడ ఉండేలా షెల్టర్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు.





